ప్రభాత
సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 ఆదివారం 31 ఆగస్టు 2025 సంపుటి: 01, సంచిక : 79
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

## ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉర్జిత్ పటేల్

అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ)గా ఆర్బీఐ మాజీ గవర్నర్ ఉర్జిత్ పటేల్ నియమితులయ్యారు. కె సుబ్రమణియన్ స్థానంలో నియమితులైన ఆయన భారత్‌తో పాటు పొరుగు దేశాలైన బంగ్లాదేశ్, భూటాన్, శ్రీలంకలకు ప్రాతినిధ్యం వహిస్తారని ఐఎంఎఫ్ వర్గాలు వెల్లడించాయి. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుంచి అర్థ శాస్త్రంలో డిగ్రీ, ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ నుంచి ఎంఫిల్, యేల్ యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్‌లో పీహెచ్‌డీ చేసిన పటేల్ 1990వ దశకం ప్రారంభంలో ఐఎంఎఫ్‌లో పని చేశారు. 2016 సెప్టెంబర్‌లో రఘురామ్ రాజన్ స్థానంలో ఉర్జిత్ ఆర్బీఐ 24వ గవర్నర్‌గా నియమితులయ్యారు.

# 50% సీలింగ్ ఎత్తివేత!



- పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాల సవరణ బిల్లులు ఆమోదించిన మంత్రివర్గం
- రెండు బిల్లులు శాసనసభలో ఆమోదించి గవర్నర్ ఆమోదానికి పంపాలని నిర్ణయం
- బీసీలకు 42% రిజర్వేషన్ల కల్పనకు వీలుగా బిల్లులు రూపొందించిన సర్కారు
- బీసీలకు 42% రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థలకు ఎన్నికలు
- గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరాం, మహమ్మద్ అజారుద్దీన్
- వరద నష్టంపై నేడు జిల్లా కలెక్టర్లు, మంత్రులతో సీఎం సమీక్ష

కేబినెట్ భేటీ నిర్ణయాలు వెల్లడించిన మంత్రులు పొన్నం, పొంగులేటి



సూర్య హైదరాబాద్

రిజర్వేషన్లపై 50% గరిష్ట పరిమితి ఎత్తివేసి పంచాయతీరాజ్, పురపాలక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వే షన్లు కల్పించేందుకు వీలుగా రూపొందించిన పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాల సవరణ బిల్లులను రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. రాష్ట్ర శాసనసభలో ఈ రెండు బిల్లులను ఆమోదించి రాష్ట్ర గవర్నర్ ఆమోదం కోసం పంపాలని నిర్ణయించింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శనివారం శాసనసభ కమిటీ హాల్లో సమావేశమైన కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అనంతరం సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సచివాలయంలో విలేకరులకు వివరాలు వెల్లడించారు. నాటి బిల్లులు: బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. స్థానిక సంస్థలతో పాటు విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు చట్టబద్ధంగా 42% రిజర్వేషన్లు కల్పించేందుకు గత మార్చిలో శాసనసభలో రెండు బిల్లులను ఆమోదించి గవర్నర్‌కు పంపించగా, ఆయన ఆమోదించకుండా రాష్ట్రపతికి పంపించడంతో ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. రిజర్వేషన్లపై 50% సీలింగ్ - మిగతా2లో



## జపాన్ పీఎం దంపతులకు మోదీ కానుకలు

- ఆంధ్రప్రదేశ్‌లో దొరికే అరుదైన చంద్రశిల బౌల్స్ అందజేత
- కశ్మీర్‌లో లభించే చేతితో అల్లిన అత్యంత నాణ్యమైన పశ్మీనా ఉన్ని శాలువను షిగేరు సతీమణి యోషికోకు బహూకరణ
- శ్వేతవర్ణ అంచుతో, ఎరుపు, గులాబి రంగుల మేళవింపుతో అందంగా ఈ శాలువా తయారు

3

## డ్రగ్స్ కట్టడికి ప్రజా ఉద్యమం




- ప్రతి ఇంటి నుంచి ఒకరు కదలాలి
- ఓయూలో డ్రగ్స్ నియంత్రణపై అవగాహన సదస్సు
- ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశంగా ఉన్న మనం మాదక ద్రవ్యాల వినియోగం పట్ల అప్రమత్తంగా ఉండాలి
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

సూర్య హైదరాబాద్

మాదక ద్రవ్యాల కట్టడికి ప్రజా ఉద్యమం అవసరమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రతి ఇంచి నుంచి ఒకరు స్వచ్ఛందంగా ముందుకొచ్చి మత్తు పదార్థాల వ్యతిరేక ఉద్యమంలో పాల్గొనకపోతే ఈ సమస్య నుంచి బయటపడలేమని చెప్పారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ లా విభాగం, విజన్-2047 ప్రొఫెషనల్ - మిగతా2లో



### సభలో అంతరాయాలతో ఎంపీలకే నష్టం

- పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు
- "సభలో గందరగోళం సృష్టించడం తప్పితే చర్చల్లో పాల్గొనేందుకు ఆసక్తి చూపని నేతపై ఒత్తిడి తేవాలి
- సభలో అంతరాయం కలిగిస్తే సభ్యులకే నష్టం. ప్రభుత్వానికి కాదు
- అవసరమైనప్పుడు ప్రభుత్వం బిల్లులను ప్రవేశపెడుతుంది

3

## నేడు ఒక్కరోజే అసెంబ్లీ

- వర్షాకాల సమావేశాలు నేటితో ముగించాలని నిర్ణయం
- బీఏసీ సమావేశంలో ప్రతిపాదించిన రాష్ట్ర ప్రభుత్వం
- ఆదివారం సభ ముందుకు 'కాళేశ్వరం'పై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టు.. చర్చ
- ఆ తర్వాత స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల పరిమితి ఎత్తివేతకు సంబంధించిన బిల్లులు
- ప్రజా సమస్యలపై 15 రోజుల పాటు చర్చించాలని బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం ప్రతిపాదన



**వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఘనత గోపీనాథ్‌ది**

అసెంబ్లీలో సంతాప తీర్మానంపై సీఎం రేవంత్‌రెడ్డి

సూర్య హైదరాబాద్

రాష్ట్ర శాసనసభ వర్షాకాల సమావేశాలు రెండోరోజు ఆదివారంతోనే ముగించాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. పలు జిల్లాల్లో వర్ష బీభత్సం, గణేశ్ నిమజ్జనం తదితరాల నేపథ్యంలో ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. అవసరమైతే కొద్ది విరామం తర్వాత మళ్లీ సమావేశాలు నిర్వహించే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు శనివారం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన జరిగిన బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) భేటీలో - మిగతా2లో

## గంటకు 400 కిలోమీటర్లు!



- దేశంలో మొట్టమొదటి హైస్పీడ్ బుల్లెట్ రైలు
- 'ఈ-10' షింకన్సెన్ రైళ్లు పంపనున్న జపాన్
- ముంబై-సబర్మతి మధ్య 2030లో పరుగు
- ప్రాజెక్టు వ్యయం రూ.1,08,000 కోట్లు

3లో



## శాశ్వత శత్రువులు శాశ్వత మిత్రులు ఉండరు

- ఇదే సమయంలో ప్రజల ప్రయోజనాలకు భంగం కలగనీయం
- మన వ్యూహాత్మక అవసరాలకు అనుగుణంగా ఆత్మనిర్భరత అనేది చాలా ముఖ్యం
- సెల్ఫ్ రిలయెన్స్ అనేది కేవలం అడ్వాంటేజ్ కాదు, అనివార్యం. ప్రపంచం వేగంగా మారుతోంది
- ఇండియా ఎవరినీ శత్రువుగా భావించదు : రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

3

### ప్రభుత్వం ప్రజా సమస్యలపై చర్చించకుండా

## పారిపోవాలని చూస్తోంది

- కాళేశ్వరం, బీసీ బిల్లుపై మాత్రమే చర్చిస్తామనడం దుర్మార్గం
- ప్రజాసమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీలో ప్రభుత్వం సమయం ఇవ్వకపోవడం దుర్మార్గం
- మాజీ మంత్రి హరీశ్‌రావు




సూర్య హైదరాబాద్

శాసనసభలో కాళేశ్వరం కమిషన్ నివేదిక, బీసీ రిజర్వేషన్ల బిల్లుపై ఒకే రోజు చర్చించి సభను వాయిదా వేసుకొని పారిపోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. వరద బీభత్సం, యూరియా కొరత, విష జ్వరాలు, గురుకుల పిల్లల మరణాలు సహా ఇతర ప్రజాసమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీలో ప్రభుత్వం సమయం ఇవ్వకపోవడం దుర్మార్గమని - మిగతా2లో



## యుద్ధం ఆపడానికి ప్రయత్నిస్తాం

- ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలన్‌స్కీతో ప్రధానీ మోదీ ఫోన్ కాల్..
- రష్యాతో యుద్ధం ఆపడానికి తమవంతు కృషి చేస్తాం
- ఈ మేరకు ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్ట్
- ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలన్‌స్కీతో మాట్లాడటం సంతోషంగా ఉంది
- తాజా పరిణామాలపై ఆయన అభిప్రాయాలను విన్నాను

3

# 50% సీలింగ్ ఎత్తివేత!

-మొదటిపేజీ తరువాయి

విధిస్తూ 2018లో పంచాయతీరాజ్ చట్టానికి, 2019లో మున్సిపల్ చట్టానికి నాటి సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన సవరణ బిల్లులు బీసీ రిజర్వేషన్ల పెంపునకు అడ్డంకిగా మారాయని విమర్శించారు. ఈ నేపథ్యంలో రిజర్వేషన్లపై 50% సీలింగ్ ఎత్తివేసేందుకు గత మంత్రివర్గ సమావేశంలో ఆర్డినెన్స్‌లను ఆమోదించి గవర్నర్‌కు పంపించగా, ఆయన వాటిని సైతం ఆమోదించకుండా రాష్ట్రపతికి సిఫారసు చేశారని చెప్పారు. మరోవైపు పంచాయతీరాజ్ ఎన్నికలను సెప్టెంబర్ 30లోగా పూర్తి చేయాలంటూ హైకోర్టు గడువు విధించిందని గుర్తు చేశారు. ఈ పరిస్థితుల్లో బీసీ రిజర్వేషన్లపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం ఇటీవల న్యాయ నిపుణులతో చర్చించిందని తెలిపారు.

తాజాగా బీసీలకు 42% రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించిందని వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించిందన్నారు. 50% సీలింగ్ ఎత్తివేసేందుకు వీలుగా ఆదివారం శాసనసభలో ప్రవేశపెట్టనున్న రెండు బిల్లుల ఆమోదానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

**ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్**

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, మాజీ క్రికెటర్ మహమ్మద్ అజారుద్దీన్‌ల పేర్లను ప్రతిపాదించాలని మంత్రివర్గం నిర్ణయించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో వర్షాలు, వరదలతో సంభవించిన ప్రాణ, ఆస్తి నష్టంపై ఆదివారం సాయంత్రం 4 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఇన్‌చార్జి మంత్రులతో సమీక్ష నిర్వహిస్తారని చెప్పారు. వర్షాలతో జాతీయ రహదారులు, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ రోడ్లు,



రైల్వే లైన్లు, చెరువులకు జరిగిన నష్టంపై సమగ్ర అంచనాలను సిద్ధం చేసి పూర్తి వివరాలతో ఈ సమావేశానికి రావాల్సిందిగా మంత్రివర్గం వారిని ఆదేశించిందని తెలిపారు. అత్యవసరంగా చేపట్టాల్సిన పునరుద్ధరణ, మరమ్మతు పనులకు ఈ సమీక్షలో సీఎం ఆమోదం తెలుపుతారన్నారు.

**గోవుల సంక్షేమానికి కొత్త విధానం**

గోవుల సంక్షేమానికి విధివిధానాలను రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. గోవుల సంక్షేమ బోర్డు ఏర్పాటు, సీఎస్ఆర్, ఇతర మార్గాల్లో నిధుల సమీకరణ తదితర అంశాలతో ఒక పాలసీని రూపొందించినట్టు పొంగులేటి తెలిపారు. ఇలావుండగా ప్రాజెక్టులకు వచ్చే వరదలను కచ్చితంగా అంచనా వేసేందుకు అవసరమైన సాంకేతిక పరికరాల సమకూర్చుకోవడానికి కావాల్సిన కేంద్ర నిధుల కోసం నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్టులో చేరాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది.

**డబ్బులు చెల్లించని మిల్లర్లపై పీడీ యాక్ట్**

గత ప్రభుత్వం 2022%-%23 రబీ సీజన్‌లో సమీకరించి మిల్లర్లకు కేటాయించిన ధాన్యంలో ఇంకా 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రికవరీ కాలేదని, ఆ ధాన్యానికి సంబంధించిన డబ్బులను రికవరీ చేయాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుందని పొంగులేటి తెలిపారు. డబ్బులు చెల్లించని మిల్లర్లపై పీడీ యాక్ట్ కింద కేసులు పెట్టాలని తీర్మానించామన్నారు. మత్స్య సహకార సంఘాలకు ఎన్నికల నిర్వహణలో జాప్యం జరుగుతున్న నేపథ్యంలో వాటిలోని సభ్యులనే పర్సన్ ఇన్‌చార్జిలుగా నియమించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

# నేడు ఒక్కరోజే అసెంబ్లీ

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం ప్రతిపాదించినట్లు సమాచారం. అయితే ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌తో పాటు బీజేపీ, ఎంఐఎం పార్టీలు కూడా కనీసం 15 రోజుల పాటు సమావేశాలు నిర్వహించాలని కోరినట్లు తెలిసింది. ఆ ప్రతిపాదనకు ప్రభుత్వం అంగీకరించక పోవడంతో భేటీ నుంచి బీఆర్ఎస్ వాకౌట్ చేసింది.

**కాళేశ్వరం నివేదిక సమర్పించనున్న సీఎం**

ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే సమావేశంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన పీసీ ఘోష్ కమిషన్ పూర్తి నివేదికను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభకు సమర్పిస్తారు. దీనిపై చర్చ అనంతరం పంచాయతీరాజ్, మున్సిపల్ చట్ట సవరణ బిల్లులపై కూడా సభలో చర్చిస్తారు. స్థానిక సంస్థలతో పాటు మున్సిపాలిటీల్లో రిజర్వేషన్లకు సంబంధించి ఉన్న గరిష్ట పరిమితిని ఎత్తివేస్తూ సవరణలు ప్రతిపాదిస్తారు. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 285 (ఎ)కు సవరణల ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు మార్గం సుగమం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**పీపీటీకి బీఆర్ఎస్ పట్టు**

పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై చర్చ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు తమకు అవకాశం ఇవ్వాలని బీఏసీ భేటీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరారు. ఈ విజ్ఞాపనను పరిశీలిస్తానని స్పీకర్ హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఇక కాళేశ్వరం నివేదికపై అసెంబ్లీలో జరిగే చర్చలో ప్రతిపక్ష నాయకుడు, మాజీ సీఎం కేసీఆర్ పాల్గొనే అవకాశాలు కనిపించడం లేదు. అయితే సభలో అనుసరించాల్సిన వ్యూహంపై కేసీఆర్ ఇప్పటికే



దిశా నిర్దేశం చేసినట్లు తెలిసింది. యూరియా కొరత, వరద బీభత్సం, విష జ్వరాలు, గురుకులాల్లో విద్యార్థుల మరణాలు తదితర ప్రజా సమస్యలపై చర్చించాలని బీఏసీ సమావేశంలో బీఆర్ఎస్ ప్రతిపాదించింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, హరీశ్‌రావుతో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, బీజేపీ శాసనసభా పక్షం నాయకుడు ఎ.మహేశ్వర్‌రెడ్డి ఈ భేటీలో పాల్గొన్నారు. ఇక శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మండలి బీఏసీ సమావేశంలో భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబుతో పాటు డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు మహేశ్‌కుమార్ గౌడ్, నెల్లికంటి సత్యం, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ నరసింహాచార్యులు పాల్గొన్నారు.

# మిరప సాగు కోసమే పత్తి పంట తొలగించారు

పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని చింతనెక్కొండ రెవెన్యూ గ్రామ శివారు ఉట్టితండాలో రైతు బాలు తన పత్తి పంటను కొంత మేర తొలగించడంపై అధికారులు శనివారం విచారణ జరిపారు. యూరియా కొరత సమస్యతోనే పంట తొలగించినట్లు సామాజిక మాధ్యమాల్లో, మీడియాలో ప్రచారం జరగడంతో అధికారులు స్పందించారు. తహసీల్దార్ వెంకటస్వామి, మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రశాంత్‌కుమార్ రైతు బాలు పంట చేనును పరిశీలించారు. సమీప పొలాల రైతులతో మాట్లాడారు. అనంతరం వ్యవసాయాధికారి ఒక ప్రకటన విడుదల చేశారు. రైతు బాలు ఐదెకరాల్లో పత్తి పంట సాగు చేయగా.. పూత, కాతతో బాగానే ఉందన్నారు. మిరప సాగు చేయడానికి అందులో 30 గుంటల మేర పత్తి చేను తొలగించినట్లు గుర్తించామని.. యూరియా కొరతతో తొలగించలేదని, బాలు రెండు దఫాలుగా 9 బస్తాల యూరియా తీసుకున్నారని చెప్పారు.



## ప్రభుత్వం ప్రజా సమస్యలపై చర్చించకుండా పారిపోవాలని చూస్తోంది

-మొదటిపేజీ తరువాయి

ధ్వజమెత్తారు. బీఏసీ సమావేశం నుంచి వాకౌట్ చేసిన అనంతరం ఎమ్మెల్యేలు మాజీమంత్రి ప్రశాంత్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డిలతో కలిసి ఆయన శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడారు. 'గ్రామాల్లో పారిశుద్ధ్యం నిర్వహణ సరిగ్గా లేక మలేరియా, డెంగీ లాంటి విషజ్వరాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అంటురోగాలు, గురుకులాల్లో విద్యార్థుల మరణాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఫోర్త్ సిటీలో ముఖ్యమంత్రి సోదరులపై వస్తున్న ఆరోపణలు, ఉద్యోగుల సమస్యలు, బనకచర్ల, తదితర అంశాలపై సభలో చర్చించాలని కోరాం. ప్రభుత్వ ధోరణి చూస్తుంటే కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చ పెట్టి బురద రాజకీయాలకు పాల్పడాలని చూస్తున్నట్టుంది. ఒక్కరోజు కాదు నాలుగు రోజులైనా సరే కాళేశ్వరం కమిషన్‌పై మాట్లాడదాం కానీ, ముందు ప్రజలు కష్టాల గురించి చర్చిద్దామని కోరాం. కనీసం పదిహేను రోజులు సభను నిర్వహించాలని కోరాం. ప్రతిపక్షాల గొంతు నొక్కడమంటే ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయడమే' అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

**మేము పీపీటీ ఇస్తామంటే ప్రభుత్వానికి భయమెందుకు?**

కాళేశ్వరం ప్రాజెక్టుపై తాము పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇస్తామంటే.. ప్రభుత్వానికి భయమెందుకని భారత రాష్ట్ర సమితి సీనియర్ నేత, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు అన్నారు. అసెంబ్లీ లాబీలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "పీపీటీకి అవకాశం ఇవ్వడం లేదంటేనే.. ఈ ప్రభుత్వం భయపడుతున్నట్లు అర్థమవుతోంది. వాస్తవాలు వినడానికి కాంగ్రెస్ పార్టీకి, శ్రీధర్‌బాబుకు ఇష్టం లేదు. తప్పులు చేశారా? లేదా? అన్నది తేల్చాల్సింది న్యాయస్థానం, ప్రజలు. తేల్చేది కాంగ్రెస్ పార్టీ, మంత్రులు కాదు. వాస్తవాలు ప్రజలకు వివరిస్తాం" అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఘనత గోపీనాథ్‌ది

హైదరాబాద్



వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన ఘనత మాగంటి గోపీనాథ్‌ది అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం అసెంబ్లీ సమావేశం ప్రారంభమైన వెంటనే మాగంటి మృతికి సంతాపం ప్రకటిస్తూ సీఎం తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం ప్రసంగిస్తూ...."విద్యార్థి దశ నుంచే గోపీనాథ్ చురుగ్గా ఉండేవారు. 1983లో తెలుగుదేశం పార్టీ ఏర్పాటైన సమయంలోనే క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న ఆయన 1985 నుంచి 1992 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తెలుగు యువత అధ్యక్షుడిగా పనిచేశారు. ఎన్టీఆర్‌కు గొప్ప భక్తుడు. పాతబస్తీ(1995), రవన్న(2000), భద్రాద్రి రాముడు(2004), నా స్టైలే వేరు(2009) వంటి సినిమాలకు నిర్మాతగా వ్యవహరించారు. రాజకీయంగా పార్టీలు వేరైనా వ్యక్తిగతంగా నాకు మంచి మిత్రుడు. చూడటానికి ఆయన క్లాస్‌గా కనిపించినా జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి మాస్ లీడర్. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నా" అని అన్నారు.

**నాకు అన్నగా, దగ్గరగా ఉండేవారు**

మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ... "నాకు అన్నగా, దగ్గరగా మాగంటి ఉండేవారు. ఆయన చిన్న తమ్ముడు దివంగత రాజ్‌కుమార్ నాకు మిత్రుడు. జూబ్లీహిల్స్ నుంచి పోటీచేయడానికి తెలుగుదేశం నుంచి టికెట్ వచ్చినప్పుడు నా దగ్గరకు వచ్చి అడిగితే.. పోటీచేయడం మంచిదని చెప్పా' అని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ 'ప్రజాసేవ ద్వారా ప్రత్యేక ముద్ర వేసిన గోపీనాథ్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చనిపోవడం చాలా బాధాకరం' అని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రిగా ఆయనతో అనేక అంశాలపై చర్చించానన్నారు.

**చిన్న ఇంట్లో ఉండటం చూసి బాధ కలిగింది: కేటీఆర్**

సంతాప తీర్మానంపై కేటీఆర్ మాట్లాడుతూ "మాగంటి గోపీనాథ్ మృతి చెందిన తరువాత మాదాపూర్‌లో ఆయన ఇంటికి నేనూ హరీశ్‌రావు వెళ్లాం. ఇంత చిన్న ఇంట్లో ఉన్నారా అని మాకు బాధ కలిగింది. బతుకమ్మ పండుగకు చీర పెట్టే సంస్కృతిని తొలుత ఆయన నియోజకవర్గంలో మాగంటి ప్రారంభించారు. మా చిన్నప్పుడు సచివాలయం ముందు పెద్ద ఎన్టీఆర్ కటౌట్ ఉండేది. దాని కింద 'మాగంటి గోపీనాథ్' అని రాసి ఉండేది. హైదరాబాద్‌లో పెద్ద కటౌట్‌లు పెట్టడం ఆయనే ప్రారంభించారు. పార్టీ నాయకుడిని నమ్ముకుంటే కష్టమొచ్చినా, నష్టమొచ్చినా పార్టీ నేతతోనే ఉండేవారు. తొలుత ఎన్టీఆర్‌తో, ఆ తరవాత కేసీఆర్‌తో నమ్మకంగా ఉన్నారు. రహమత్‌నగర్‌లో ఎస్.పి.ఆర్. కాలనీలో ఐదెకరాల క్వారీ భూమిని కబ్జా చేయాలని చూస్తే పట్టుబట్టి సామాజికావసరాలకు ఉపయోగపడేలా గోపీనాథ్ అభివృద్ధి చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఆయన మృతి తీరని లోటు. వారి కుటుంబానికి భారత రాష్ట్ర సమితి అండగా ఉంటుంది" అని అన్నారు. తలసాని శ్రీనివాసయాదవ్ మాట్లాడుతూ తెలుగు యువతలో గోపీనాథ్‌తో కలిసి అనేక కార్యక్రమాల్లో పనిచేశానన్నారు. కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, వివేకానందా, ప్రశాంత్‌రెడ్డిలు మాట్లాడుతూ మాగంటి మృతి ప్రజలకు తీరనిలోటన్నారు. భాజపా సభ్యుడు వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ మాగంటి మృతికి భాజపా తరపున ప్రగాఢ సానుభూతి తెలిపారు. మజ్లిస్ సభ్యుడు బలాలా మాట్లాడుతూ మంచి పనులు చేసిన గోపీనాథ్‌ను ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారన్నారు. సీపీఐ సభ్యుడు కూనంనేని మాట్లాడుతూ మాగంటి అకాలమరణం చాలా బాధాకరమన్నారు. చివర్లో సభాపతి ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ ప్రజల్లో గోపన్నగా మాగంటి పేరు సంపాదించారన్నారు. సభ్యులంతా రెండు నిమిషాలు మౌనం పాటించిన అనంతరం సభను సభాపతి ఆదివారానికి వాయిదా వేశారు. ఉదయం 10.30 గంటలకు సభ ప్రారంభమవుతుందని చెప్పినా తొలిరోజే 5 నిమిషాలు ఆలస్యమైందని భారత రాష్ట్ర సమితి సభ్యులన్నారు.

## డ్రగ్స్ కట్టడికి ప్రజా ఉద్యమం

-మొదటిపేజీ తరువాయి

ఫౌండేషన్ సంయుక్తంగా ఓయూ దూర విద్య కేంద్రం ఆడిటోరియంలో "భారత్‌లో డ్రగ్స్‌పై పోరాటం-న్యాయ, విధాన దృష్టికోణం" అనే అంశంపై శనివారం నిర్వహించిన సెమినార్‌లో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశంగా ఉన్న మనం మాదక ద్రవ్యాల వినియోగం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. యువతకు చట్టాలపై అవగాహన ఉన్నా మత్తు పదార్థాలకు బానిసలై నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం ఆధునిక సాంకేతికతతో ఏదైనా సాధించే దశకు చేరుకున్నామని, అయితే మాదక ద్రవ్యాలకు బానిసలైతే, ఏ సాంకేతికత, అభివృద్ధి మనల్ని కాపాడలేవని కిషన్‌రెడ్డి హెచ్చరించారు. మాదక ద్రవ్యాల కట్టడికి.. పౌర సమాజాన్ని భాగస్వామ్యం చేస్తూ ప్రభుత్వాలు సమగ్ర ప్రణాళికతో పని చేయాలని సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ సూచించారు. మాదకద్రవ్యాలు, మద్యపానం, అవినీతి ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉంటాయని.. వీటన్నింటి కట్టడిపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. మత్తు పదార్థాలకు బానిసలైన యువత వల్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని విజన్ 2047 ప్రొఫెషనల్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ హరిచరణ్ అన్నారు. యువత మాదక ద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉంటామని శపథం చేయాలని కోరారు. డ్రగ్స్ వినియోగం, పర్యవసానాలపై ఓయూ అనేక కార్యక్రమాలు చేపడుతోందని ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేశరెడ్డి అన్నారు. మన దేశం ఎదుర్కొంటున్న సమస్యల్లో మత్తు పదార్థాల వినియోగం అత్యంత ప్రమాదకరమైనదని తెలిపారు.

# గంటకు 400 కిలోమీటర్లు!



భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అతిపెద్ద ప్రాజెక్టుల్లో ఒకటైన ముంబై%–%అహ్మదాబాద్ హై స్పీడ్ రైల్ ప్రాజెక్టు పనులు ఊపందుకున్నాయి. గుజరాత్‌లోని స్టేషన్ ్లలో సివిల్ పనులు పూర్తి అయ్యాయని రైల్వే శాఖ ప్రకటించింది. అత్యాధునిక సాంకేతికతతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టులో భాగంగా ఈస్ట్ జపాన్ రైల్వే కంపెనీ అభివృద్ధి చేస్తున్న 'ఈ%–%10' షింకన్సెన్ బుల్లెట్ రైలు 2030లో పట్టాలెక్కనుంది. గంటకు 400 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లడం ఈ ట్రైన్ ప్రత్యేకత. జపాన్ పర్యటనలో భాగంగా షింకన్సెన్ బుల్లెట్ రైలులో భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రయాణించడం ప్రాధాన్యత సంతరించుకుంది. జపాన్ సహకారంతో ముంబై%–%అహ్మదాబాద్ హై స్పీడ్ రైల్ ప్రాజెక్టును భారత ప్రభుత్వం శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. హై స్పీడ్ రైల్ నడపడం కోసం అక్కడ శిక్షణ పొందుతున్న భారత డ్రైవర్లతోనూ మోదీ ముచ్చటించారు. ఈ నేపథ్యంలో దేశంలోని తొలి హై స్పీడ్ రైల్ ప్రాజెక్టు మరోసారి వార్తల్లోకెక్కింది.

**508 కి.మీ. కారిడార్**

బుల్లెట్ రైలు ప్రాజెక్టు గుజరాత్, మహారాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతమైన దాద్రా నగర్ హవేలీల గుండా పోతుంది. మొత్తం కారిడార్ పొడవు 508 కిలోమీటర్లు. ఇందులో 12 స్టేషన్లు ఉంటాయి. వీటిలో మహారాష్ట్రలో నాలుగు, గుజరాత్‌లో ఎనిమిది రానున్నాయి.
మహారాష్ట్రలో ముంబై స్టేషన్ భూగర్భంలో నిర్మిస్తుండగా మిగిలిన థానే, విరార్, బోయిసర్, అలాగే గుజరాత్‌లోని వాపి, బిలిమోరా, సూరత్, భారుచ్, వడోదర, ఆనంద్, అహ్మదాబాద్, సబర్మతి వద్ద ఎలివేటెడ్ స్టేషన్ ్ల రానున్నాయి.
మొత్తం 8 స్టేషన్లలో ఫౌండేషన్ పనులు పూర్తయ్యాయి. 395 కి.మీ పియర్ పనులు, 407 కి.మీ. ఫౌండేషన్, 337 కి.మీ. గర్డర్ క్యాస్టింగ్ కూడా పూర్తయ్యాయి.
17 రివర్ బ్రిడ్జిల నిర్మాణం పూర్తయింది. మరో 9 రివర్ బ్రిడ్జిల నిర్మాణం పూర్తికావచ్చింది.
317 కి.మీ. వయడక్ట్ నిర్మాణం కూడా పూర్తయింది. గుజరాత్‌లో 198 కిలోమీటర్ల ట్రాక్ సిద్ధమైంది.

**ట్రయల్ రన్ 2027లో..**

గుజరాత్‌లో మొదటి 50 కిలోమీటర్ల మార్గంలో 2027లో బుల్లెట్ రైలు పరుగు తీయనుంది. గుజరాత్‌లోని స్టేషన్ల నిర్మాణం 2027 డిసెంబర్ నాటికి, మొత్తం ప్రాజెక్టు 2029 డిసెంబర్ నాటికి పూర్తవుతుందని రైల్వే శాఖ ప్రకటించింది.

**రూ.78,839 కోట్ల వ్యయం**

ముంబై%–%అహ్మదాబాద్ హై స్పీడ్ రైల్ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.1,08,000 కోట్లు. ఈ ఏడాది జూన్ 30 నాటికి రూ.78,839 కోట్లు ఖర్చు చేశారు. ప్రాజెక్టు అంచనా వ్యయంలో 81 శాతం మొత్తాన్ని జపాన్ ఇంటర్నేషనల్ కో%–%ఆపరేషన్ ఏజెన్సీ (జికా) ద్వారా జపాన్ ప్రభుత్వం సమకూరుస్తోంది.
? ఈ ప్రాజెక్టులో రైల్వే శాఖకు 50 శాతంబీ మహారాష్ట్ర, గుజరాత్ ప్రభుత్వాలకు చెరి 25 శాతం వాటా ఉంది. ఆర్థిక సహాయంతోపాటు భారత్‌లో సమాచార సేకరణ, పరీక్షల కోసం రెండు షింకన్సన్ రైళ్లను జికా ఉచితంగా సరఫరా చేస్తోంది.

**స్థల సేకరణ పూర్తి**

మహారాష్ట్రలో భూసేకరణ, అనుమతుల జాప్యం, కోవిడ్%–%19 మహమ్మారి.. తదితర కారణాలతో ఈ ప్రాజెక్టు దాదాపు రెండున్నరేళ్లు ఆలస్యం అయింది. ప్రాజెక్టుకు కావాల్సిన 1,389.5 హెక్టార్ల భూ సేకరణ పూర్తి అయినట్టు రైల్వే శాఖ వెల్లడించింది. అన్ని అనుమతులూ పొంది, సివిల్ కాంట్రాక్టులన్నీ నిర్మాణ సంస్థలకు అప్పగించారు.

**80 నిమిషాల్లో...**

గంటకు 400 కి.మీ. వేగంతో పరిగెత్తే ఈ%–%10 బుల్లెట్ ట్రైన్ ముంబై నుంచి సబర్మతికి మధ్య ఉన్న 508 కిలోమీటర్ల దూరాన్ని నాన్ %–%స్టాప్‌గా అయితే 80 నిముషాల్లో పూర్తి చేస్తుంది.

**ఈ–5 కాదు.. ఈ–10 రైళ్లు**

ఒప్పందంలో భాగంగా జపాన్ ప్రభుత్వం 'ఈ%–%5' షింకన్సెన్ బుల్లెట్ రైళ్లు మనదేశానికి పంపాలి. కానీ, ఇప్పుడు అత్యాధునికమైన 'ఈ%–%10' రైళ్లు ఆ దేశం తయారుచేస్తోంది. వాటినే మనకు పంపనుంది. ఇవి జపాన్ తోపాటు భారత్‌లోనూ 2030 ప్రారంభంలో ఎంట్రీ ఇవ్వనున్నాయి. 'ఈ%–%5' బుల్లెట్ ట్రైన్ వేగం గంటకు గరిష్టంగా 320 కి.మీ. కాగా, ఈ%–%10 రైలు వేగం 400 కి.మీ. ఈ రైళ్లను భారత్‌లోనూ తయారు చేసే అవకాశం ఉంది.

**సముద్రగర్భ రైల్ టన్నెల్**

ఈ కారిడార్‌లో 21 కిలోమీటర్ల పొడవైన సముద్రగర్భ రైల్ టన్నెల్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ముంబై%–%థానే మధ్య నిర్మిస్తున్న ఈ టన్నెల్‌లో భారత్‌లో మొట్టమొదటి 7 కి.మీ. పొడవైన సముద్రగర్భ సొరంగం కూడా ఉంది. 13.1 మీటర్ల వ్యాసం కలిగిన ఒకే ట్యూబ్ సొరంగంలో రెండు ట్రాక్‌లు ఉంటాయి.
మహారాష్ట్రలోని 4 కి.మీ. టన్నెల్ పనులు, గుజరాత్‌లోని ఒకే ఒక్క టన్నెల్ నిర్మాణం పూర్తయ్యాయి.
హైస్పీడ్ రైల్ కారిడార్ మొత్తం పొడవు 508 కి.మీ.
నర్మద, తపతి వంటి నదులపై నిర్మిస్తున్న మొత్తం 25 రివర్ బ్రిడ్జిలలో 17 పూర్తి
మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.1,08,000 కోట్లలో ఇప్పటికే రూ.78,839 కోట్ల వ్యయం
గుజరాత్‌లో 2027లో 50 కిలోమీటర్లలో పాక్షిక కార్యకలాపాలు
2030లో పూర్తిస్థాయిలో పరుగులు తీయనున్న బుల్లెట్ రైల్

# శాశ్వత శత్రువులు శాశ్వత మిత్రులు ఉండరు

న్యూఢిల్లీ

ఆత్మనిర్భర్ భారత్, రక్షణ రంగంలో స్వయం సమృద్ధి అత్యావశ్యకమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. దేశాల మధ్య శాశ్వత శత్రుత్వం, శాశ్వత మిత్రత్వం అనేది ఉండదని, శాశ్వత ప్రయోజనాలు మాత్రమే ఉంటాయని నొక్కిచెప్పారు. అమెరికాతో టారిఫ్ ఉద్రిక్తతలు, ప్రధాన మంత్రి మోదీ చైనా పర్యటనలో నేపథ్యంలో ఇండియా–చైనా సంబంధాలపై భారత్ అనుసరిస్తున్న వైఖరిని ఆదివారంనాడిక్కడ జరిగిన ఓ జాతీయ మీడియా సదస్సులో రాజ్‌నాథ్ వివరించారు.

**ముఖ్యాంశాలు**

1. మన వ్యూహాత్మక అవసరాలకు అనుగుణంగా ఆత్మనిర్భరత అనేది చాలా ముఖ్యం. మనకు శాశ్వత శత్రుత్వం, శాశ్వత మిత్రత్వం అనేది ఉండదు. శాశ్వత ప్రయోజనాలే ఉంటాయి. ప్రపంచ వ్యాప్తంగా వాణిజ్యపరంగా యుద్ధం తరహా పరిస్థితి ప్రస్తుతం ఉంది. అమెరికా అధ్యక్షుడు భారత్ వస్తువులపై 50 శాతం సుంకం విధించారు. జాతీయ ప్రయోజనాల విషయంలో ఇండియా రాజీ పడదు. ఎవరు ఎంత ఒత్తిడి తెచ్చినా భారతదేశం రైతులు, చిన్న వ్యాపారులు,



దుకాణదారులు, పశువుల పెంపకందారులు, సాధారణ ప్రజానీకం ప్రయోజనాలకు నిరంతరం ప్రాధాన్యతనిస్తుంది. ఇండియా ఎవరినీ శత్రువుగా భావించదు. ఇదే సమయంలో ప్రజల ప్రయోజనాలకు భంగం కలగనీయం.
2. సెల్ఫ్ రిలయెన్స్ అనేది కేవలం అడ్వాంటేజ్ కాదు, అనివార్యం. ప్రపంచం వేగంగా మారుతోంది. కొత్త సవాళ్లు పుట్టుకొస్తున్నాయి. రక్షణరంగంలో ఇతరులపై ఎంతోకాలం ఆధారపడలేం. ప్రస్తుత పరిస్థితుల్లో స్వయం సమృద్ధి ఇటు ఆర్థిక వ్యవస్థకు మన భద్రతకు చాలా ముఖ్యం.
3. భవిష్యత్ యుద్ధ నౌకలన్నీ దేశీయంగానే తయారవుతారు. త్వరలోనే సుదర్శన్ చక్ర డిఫెన్స్ సిస్టంను ఆవిష్కరించనున్నాం.
4.స్వదేశీ డిఫెన్స్ సిస్టమ్‌ల సమర్థత ఏమిటో పహల్గాం ఉగ్రదాడి అనంతరం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో చాటి చెప్పాం.
5.2014లో రూ.700 కోట్లు ఉన్న రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు ఇవాళ రూ.24,000 కోట్లకు పెరిగాయి. దిగుమతుదారు నుంచి ఎగువతిదారుగా భారత్ ఎదిగింది.

# జపాన్ పీఎం దంపతులకు మోదీ కానుకలు

న్యూఢిల్లీ

జపాన్‌లో పర్యటించిన భారత ప్రధాని నరేంద్ర మోదీ శనివారం జపాన్ ప్రధానమంత్రి షిగేరు ఇషిబాకు గౌరవప్రదంగా కొన్ని విలువైన కానుకలు బహూకరించారు. షిగేరు సతీమణికి సైతం మోదీ కానుక అందజేశారు. కశ్మీర్‌లో లభించే చేతితో అల్లిన అత్యంత నాణ్యమైన పశ్మీనా ఉన్ని శాలువను షిగేరు సతీమణి యోషికోకు బహూకరించారు. లద్దాఖ్‌లోని ఛాంగ్‌థంగీ జాతి మేక ఉన్నితో ఈ పశ్మీనా శాలువను తయారుచేశారు. ఈ శాలువ అత్యంత తేలికగా, మృదువుగా, వెచ్చగా ఉంటుంది. గతంలో కశ్మీరీ రాజుల కాలంలో ఈ పశ్మీనా ఉన్ని దుస్తులను ఎంతగానో ఇష్టపడేవారు. అదే సంస్కృతిని కశ్మీరీలు పరంపరగా కొనసాగిస్తూ హస్తకళను జాగ్రత్తగా కాపాడుకుంటున్నారు. శ్వేతవర్ణ అంచుతో, ఎరుపు, గులాబి రంగుల మేళవింపుతో అందంగా ఈ శాలువాను తయారుచేశారు. కాగితపు గుజ్జు, జగురు ఇతర సామగ్రితో అందంగా రూపొందించిన చిన్న పెట్టెలో పెట్టి ఈ శాలువాను ఆమెకు అందజేశారు. ఈ చిన్న పెట్టె మీద సైతం పుష్పాలు, పక్షుల చిత్రాలను అందంగా పెయింటింగ్ వేశారు. జపాన్ ఆహార అలవాట్లకు అనువుగా.. ఆంధ్రప్రదేశ్‌లో దొరికే అరుదైన గోధుమరంగు మూన్‌స్టోన్ రాయితో చేసిన రామెన్ గిన్నెను జపాన్ ప్రధానికి మోదీ బహూకరించారు. ఈ రామెన్ బౌల్‌ను పెట్టేందుకు రాజస్తానీ పార్చిన్‌కారి



శైలిలో శ్వేతవర్ణ మక్రానా పాలరాయితో ఒక బేస్‌ను తయారుచేశారు. ఈ బేస్‌పై అరుదైన చిన్న రాళ్లను పొదిగారు. ఈ బౌల్‌లో ఆహారాన్ని జపాన్ శైలిలో తినేందుకు రెండు చాప్‌స్టిక్‌లను తయారుచేశారు. వాటి కొనలను వెండితో రూపొందించారు. పెద్ద బౌల్‌కు తోడుగా నాలుగు చిన్న బౌల్‌లను అందజేశారు. జపాన్‌లోని డోంబురీ, సోబా సంప్రదాయాల్లో ఇలా ఒక పెద్ద గిన్నె, నాలుగు చిన్న గిన్నెలను వాడతారు. మూన్‌స్టోన్ రాయి ప్రేమ, సమతుల్యత, రక్షణలను సూచిస్తుంది.

## సభలో అంతరాయాలతో ఎంపీలకే నష్టం

పార్లమెంటులో తరచూ అంతరాయం కలిగించడం వల్ల సభ్యులకే నష్టం వాటిల్లుతుందని, ప్రభుత్వానికి కాదని పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు పేర్కొన్నారు. చర్చల్లో పాల్గొనాలని తమ నాయకులపై ఆ పార్టీల ఎంపీలు ఒత్తిడి తేవాలన్నారు. గొడవలు, అంతరాయాలకు పాల్పడితే చివరకు అది పార్లమెంటు సభ్యులకే నష్టం కలిగిస్తుందన్నారు. అంతరాయం కలిగించాలంటూ నేతలు ఇచ్చే ఆదేశాలను అడ్డుకోవాలని యువ ఎంపీలకు కేంద్ర మంత్రి సూచించారు. "ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యంలో పార్లమెంటరీ వ్యవస్థ" అన్న అంశంపై కర్ణాటక హైకోర్టు న్యాయవాదులు ఏర్పాటు చేసిన సభలో రిజిజు మాట్లాడుతూ.. "సభలో గందరగోళం సృష్టించడం తప్పితే చర్చల్లో పాల్గొనేందుకు ఆసక్తి చూపని నేతపై ఒత్తిడి తేవాలి. సభలో అంతరాయం కలిగిస్తే సభ్యులకే నష్టం. ప్రభుత్వానికి కాదు. అవసరమైనప్పుడు ప్రభుత్వం బిల్లులను ప్రవేశపెడుతుంది. చివరకు సభ్యులే నష్టపోతారు. ముఖ్యంగా ప్రతిపక్ష సభ్యులు" అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఇటీవల ముగిసిన వర్షాకాల సమావేశాలను ప్రస్తావించిన రిజిజు.. చర్చల్లో పాల్గొనాలని విపక్ష పార్టీలకు అనేకసార్లు విజ్ఞప్తి చేశామని గుర్తుచేశారు. సభా కార్యకలాపాలకు సంబంధించి ప్రతిరోజు ఉదయమే జాబితా సిద్ధమవుతుందని, ఏయే అంశాలు చర్చించాలి, ఎంత సమయం అనే విషయాన్ని ముందస్తుగా నిర్ణయిస్తారన్నారు. కానీ, నేతల సూచనల మేరకు ఆయా విపక్ష పార్టీ సభ్యులు సభలో నడుచుకుంటారని, తద్వారా అంతరాయం కలిగిస్తారని అన్నారు. ఈ విషయంపై యువ ఎంపీలు ఆలోచన చేయాలని, చర్చల్లో పాల్గొనాలని సూచించారు.

## 'నేనే ఒరిజినల్ సీఎం..'

## బీహార్ రాజకీయాల్లో నాటకీయ పరిణామం



బీహార్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన ఓటర్ అధికార్ యాత్రలో నాటకీయ పరిణామం చోటు చేసుకుంది. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ తనను తాను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించుకున్నారు. ఈ పరిణామం అక్కడి రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది.
బీహార్‌లో రాహుల్ గాంధీ చేపట్టిన ఓటర్ అధికార యాత్ర పాట్నా సభతో పూర్తి కానుంది. ఈ రోజు యాత్ర సరన్ జిల్లా చాప్రా నుంచి ప్రారంభమై, ఆరా, భోజ్‌పూర్ మీదుగా సాగింది. బీహార్ సీఎం నితీశ్ కుమార్‌ను 'కాపీక్యాట్ సీఎంగా' అభివర్ణిస్తూ ఆరాలో నిర్వహించిన ర్యాలీలో తేజస్వి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. నితీశ్ నా విధానాలను కాపీ కొడుతూ.. ప్రజలను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. కానీ, తేజస్వి ప్రజల్లోకి దూసుకుపోతుంటే.. ఈ ప్రభుత్వం మాత్రం వెనుకబడిపోయింది. మీకు సిసలైన సీఎం కావాలా? లేదంటే నకిలీ సీఎం కావాలా? అంటూ తేజస్వి మాట్లాడారు. తద్వారా తనను తాను సీఎం అభ్యర్థిగా తేజస్వి యాదవ్ ప్రకటించుకున్నట్లైంది. ఆ సమయంలో రాహుల్ గాంధీతో పాటు సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్‌లు తేజస్విని చూస్తూ ఉండిపోయారు.
కాంగ్రెస్ జాతీయ పార్టీ అయినప్పటికీ.. బీహార్‌కు ఆర్జేడీనే పెద్దన్నగా తేజస్వి గతంలో వ్యాఖ్యానించారు. ఓటర్ అధికార్ యాత్రలో ఈ ఇద్దరు నేతలూ కలిసే ముందుకు సాగారు. కానీ ఎక్కడా కాంగ్రెస్‌గానీ, రాహుల్ గాంధీగానీ అధికారికంగా బీహార్ సీఎం అభ్యర్థి ఎవరన్నదానిపై స్పందించలేదు. ఇదిలా ఉంటే.. కాంగ్రెస్–ఆర్జేడీ మధ్య సీట్ల పంపకాల వ్యవహారం ఇంకా ఓ కొలిక్కి రాలేదని ఓ ప్రముఖ జాతీయ మీడియా సంస్థ తాజాగా కథనం ఇచ్చింది. తాము ఆశించినన్ని సీట్లు ఆర్జేడీ ఇవ్వకపోవచ్చనే యోచనలో ఉన్న కాంగ్రెస్.. తేజస్విని సీఎం అభ్యర్థిగా ప్రమోట్ చేసేందుకు ముందుకు రావడం లేదన్నది ఆ కథనం సారాంశం. 2020లో బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ వ్యతిరేక మహాఘట్‌బంధన్ కూటమి తరపున కాంగ్రెస్ 70 స్థానాల్లో పోటీ చేసి.. కేవలం 19 స్థానాల్లో టగ్గింది. అయితే ఈసారి కూడా అన్నే స్థానాలను కాంగ్రెస్ ఆశిస్తున్నట్లు సమాచారం. అక్టోబర్ లేదంటే నవంబర్‌లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 35 ఏళ్ల తేజస్వి యాదవ్ గతంలో రెండుసార్లు డిప్యూటీ సీఎంగా పని చేశారు. ఓటర్ అధికార్ యాత్ర బీహార్‌లో ఆరా పట్టణంలో 2025 ఆగస్టు 30న జరిగింది. ఈ రోజు యాత్ర సరన్ జిల్లా చాప్రా నుంచి ప్రారంభమై, ఆరా, భోజ్‌పూర్ మీదుగా సాగింది.

## యుద్ధం ఆపడానికి ప్రయత్నిస్తాం..



గత కొన్నేళ్ల నుంచి రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య భీకర యుద్ధం నడుస్తోంది. రెండు దేశాల్లో ప్రతీరోజూ ఎక్కడో చోట మిస్సైల్స్ దాడులు జరుగుతూనే ఉన్నాయి. ఇప్పటికే రెండు దేశాలు చాలా నష్టపోయాయి. అయినా కూడా యుద్ధం ఆగటం లేదు. రష్యా యుద్ధం ఆపడానికి ఒప్పుకోవటం లేదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండు దేశాల మధ్య యుద్ధాన్ని ఆపడానికి ఎంతో ప్రయత్నించారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో చర్చలు కూడా జరిపారు. పుతిన్ సానుకూలంగా స్పందించలేదు. ఇలాంటి సమయంలో ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత్ ఈ విషయంలో కలుగజేసుకునే అవకాశం కనిపిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ ప్రస్తుతం చైనాలో ఉన్నారు. రేపు (ఆదివారం) చైనాలోని టియాన్‌జిన్ పట్టణంలో జరిగే షాంగై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమిట్‌లో పాల్గొంటారు. ఈ సమిట్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా పాల్గొంటారు. ఇలాంటి సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ జెలన్‌స్కీకి ఫోన్ చేశారు.

**యుద్ధం ఆపడానికి ప్రయత్నిస్తాం..**

ప్రధాని నరేంద్ర మోదీ టెలిఫోన్ ద్వారా జెలన్‌స్కీతో మాట్లాడారు. ఉక్రెయిన్, రష్యా యుద్ధం ప్రస్తావన తెచ్చారు. దేశంలోని పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. రష్యాతో యుద్ధం ఆపడానికి తమవంతు కృషి చేస్తామన్నారు. ఈ మేరకు ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్ట్ పెట్టారు. ఆ పోస్టులో.. 'ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలన్‌స్కీతో మాట్లాడటం సంతోషంగా ఉంది. తాజా పరిణామాలపై ఆయన అభిప్రాయాలను విన్నాను. శాంతియుతంగా యుద్ధానికి వీలైనంత త్వరగా ముగింపు పలకడానికి సహకరిస్తామని చెప్పాం. ఉక్రెయిన్‌తో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తాం' అని పేర్కొన్నారు.

# ఎన్నికల్లో దళితులకు ఇచ్చిన వాగ్దానం అంబేద్కర్ అభయహస్తం(దళిత బంధు) వెంటనే అమలు చేయాలి

దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

కెవిపిఎస్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు

కొండమడుగు నర్సింహా డిమాండ్

**భువనగిరి, ఆగష్టు 30( ప్రభాత సూర్య):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో దళితులకు ఇచ్చిన వాగ్దానం అంబేద్కర్ అభయహస్తం (దళిత బంధు) స్కీమును 12 లక్షలగా నిర్ణయించి ఇస్తామన్న వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని, దళితులపై దాడులను అరికట్టాలని కులవ్యక్ష వ్యతిరేక పోరాట సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొండమడుగు నర్సింహా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం భువనగిరి పట్టణంలోని కెవిపిఎస్ జిల్లా కార్యాలయంలో సంఘం జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా అధ్యక్షులు దుబ్బ లింగం అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహా పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం దళితులకు ఇస్తున్న దళిత బంధు పథకాన్ని అదనంగా పెంచి కొనసాగిస్తామన్న వాగ్దానం నీటి మూటగా మిగిలిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో దళిత బంధు పేరు మార్చి అంబేద్కర్ అభయస్తం పేరుతో రూ. 12 లక్షలు ఇస్తామన్న వాగ్దానాన్ని ఇప్పటికైనా అమలు చేయుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వంలో సాంక్షనైన వాటిని విడుదల చేసి ఇవ్వాలని సూచించారు. గత ప్రభుత్వం నుండి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అమలయ్య స్కీములను పూర్తిగా రద్దు చేశారని నేటి కాంగ్రెస్ ప్రభుత్వమన్న యాక్షన్ ప్లాన్ విడుదల చేసి దళితుల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. దేశంలో, రాష్ట్రంలో దళితుల పైన రోజురోజుకు దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. బిజెపి మనువాద ప్రభుత్వం రాజ్యాంగంలో ఉన్న దళితులకు సంబంధించిన హక్కులను, చట్టాలను ఎత్తివేయాలనే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కులాంతర వివాహాలు చేసుకున్న వారికి రక్షణ లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రక్షణ చట్టం తేవాలని, కులాంతర వివాహితులకు ఇవ్వాల్సిన పారితోషకాన్ని మూడు సంవత్సరాలుగా ఇవ్వడం లేదని వెంటనే ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేసినారు. ఇండస్ట్రియల్ ద్వారా అమలయ్యే స్కీముకు గత ఐదు సంవత్సరాలుగా సబ్సిడీ విడుదల చేయకపోవడంతో దళిత, గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా సబ్సిడీని విడుదల చేసి ఆదుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు



దళితులకు ఇచ్చిన ఏఒక్క వాగ్దానం అమలు కావడం లేదని పేరుకే పథకాలు కొనసాగిస్తామని ఆర్భాటాలు చేస్తున్నారు తప్ప అమలుకు నోచుకోవడం లేదని వాగ్దానాల అమలుకు రానున్న కాలంలో పోరాటానులను కొనసాగిస్తామని అందుకు దళితులు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని నర్సింహా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్లాపురం వెంకటేష్ , గ్యార అశోక్, వడ్డేపల్లి యాదగిరి, జిల్లా సహాయ కార్యదర్శి కొంపల్లి గంగయ్య, కంజర్ల అశోక్, జిల్లా కమిటీ సభ్యులు ఎటెల్లి నర్సింహా, కోట కిష్టయ్య, జంగంపల్లి, బుగ్గ రాములు తదితరులు పాల్గొన్నారు.

## వేలంలో లడ్డు దక్కించుకున్న ముస్లిం

మతసామరస్యానికి నిదర్శనం

సన్మానించిన ఉపాధ్యాయులు



**చిట్యాల, ఆగష్టు 30( ప్రభాత సూర్య ):** మతసామరస్యానికి నిదర్శనంగా చిట్యాల లో గణేష్ లడ్డూను ఒక ముస్లిం దక్కించుకున్నారు. చిట్యాల పట్టణంలోని గ్రీన్ గ్రో పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం నెలకొల్పిన వినాయక విగ్రహం వద్ద లడ్డు వేలం పాట శనివారం నిర్వహించారు. పాఠశాలకు చెందిన ఎనిమిదవ తరగతి విద్యార్థి సోను సోయల్ తండ్రి షేక్ అజీముద్దీన్ వేలంలో గణేష్ లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా అజీముద్దీన్ మాట్లాడుతూ... గణపతి లడ్డు దక్కించుకోవడం సంతోషంగా ఉందన్నారు. మతాలకు అతీతంగా స్నేహభావంతో ఒకరికొకరు పండుగల్లో పాలు పంచుకోవాలని అన్నారు. ప్రజలందరూ స్నేహభావంతో మెలగాలనేది తన అభిప్రాయమని, అలాంటి సబ్బుద్ధిని వినాయకుడు అందరికీ ప్రసాదించాలని పేర్కొన్నారు. మత సామరస్యానికి ప్రత్యేకగా నిలిచి వేలం లో పాల్గొని లడ్డూను కైవసం చేసుకున్న షేక్ అజీముద్దీన్ ను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, ఏవో పోలా గోవర్ధన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం......

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** హెూప్ ఫౌండేషన్



ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్న ప్రసాద (భోజ) కార్యక్రమం శనివారం 147 వ వారం పూర్తి చేసుకుంది. శనివారం చేపట్టిన అన్న ప్రసాద కార్యక్రమంలో సుమారు 2000 పాల్గొని భోజనం చేయడం జరిగింది. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న భోజన కార్యక్రమం లో వాలంటీర్లు భాధ్యత తో వ్యవ వారిస్తూ ముందుకు సాగడం పట్ల ప్రతి ఓక్క వాలంటరీకి హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. హెూప్ పౌండేషన్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న దాన కార్యక్రమంలో భాగంగా 2 వేల మంది పేదలు, నిత్యం కష్టపడి బతుకుతున్న కూలీలు కడుపునిండ భోజనం అందుకోవడం జరిగిందని అన్నారు. ఉచిత భోజనం అందజే యడం పట్ల కూలీలు సంతోషం వ్యక్తం చేస్తున్నరని, కోంతమంది కూలిలు మాట్లాడుతు తాము రోజంతా కష్టపడితేగాని పూట గడవదని కానీ ప్రతి వారం కొండ విజయ్ కుమార్ సారు భోజనం అందజేయడం గోప్ప ఉరట అని, భావోద్వేగంతో చెప్పరు. ఆకలితో అలమటిస్తున్న ఎందరో జీవితాలలో హెూప్ పౌండేషన్ ఒక ఆశ ను నింపిందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెూప్ పౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన

కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లిగస్వామి

సంస్థాన్





**నారాయణపురం, ఆగష్టు 30( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల చెందిన గుర్రం మనేమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి మృతురాలి కుటుంబానికి 5,000 రూపాయలు మాజీ వార్డ్ నెంబర్ ఉప్పరగోని యాదయ్య, రత్తిపల్లి యాదయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దూసరి వెంకటేష్ గౌడ్, రేవలపల్లి గోపాల్, శికిలమెట్ల హేమేందర్,కర్నాటి నవీన్, ఏపూరి శివయ్య, పల్లె ఆనంద్ గౌడ్, గుండమల్ల బలరాం, వివిధ పార్టీల నాయకులు సంగిశెట్టి లక్ష్మీనారాయణ, సూరపల్లి శ్రీనివాస్, దోర్నాల కృష్ణ బాబు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

విఘ్నేశ్వరునికి ఘనంగా పూజలు నిర్వహించిన పాపి రెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి



**కూకట్ పల్లి, ఆగస్ట్ 30 (ప్రభాత సూర్య) :** గణాలకు అధిపతి అయిన గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని పాపి రెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నంబర్ 11 సి బ్లాక్ రోడ్డులో స్థానికులు ఏర్పాటు చేసిన వినాయక మండపానికి పాపి రెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పూజలో పాల్గొని అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి, ఇతర నాయకులు వినాయక మండప పెద్దలతో కలిసి విఘ్నేశ్వర స్వామి వారి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి ఆ దేవ దేవుడు విఘ్నేశ్వర స్వామినీ ప్రజలు అందరు చల్లగా ఆయురారోగ్యాలతో వుండలనీ కోరుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గడ్డం రాజేశ్వర రెడ్డి, దొడ్ల రామిరెడ్డి, మాయ రాజయ్య, చిట్టి రెడ్డి గోపాల్ రెడ్డి, తడికల రాజి రెడ్డి, మాయ బాలనర్శయ్య, తిరుపతి రెడ్డి, మల్లేశ్ యాదవ్, వంగూరి శరత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, స్వామి, మల్ల రెడ్డి, కె వెంకట్ రెడ్డి, శ్రవణ్ గుప్త, గుమ్మాల దామోదర్ రెడ్డి, దొడ్ల సాయి రెడ్డి, రమేష్, సి వీ రమణా రెడ్డి, కూర జగదీశ్వర్, సాయి నాథ్ రెడ్డి, మహేష్, బట్టు నర్సింహ రెడ్డి, వీరచారీ, సత్యనారాయణ రెడ్డి, రవి, నరసింహ, లక్ష్మణ్, చెన్న కేశవరెడ్డి, శ్రీను మేస్త్రి, ప్రభాకర్, శ్రీకాంత్, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాల్స ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు

ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం నాగరాజ్




**నల్గొండ ఆగస్టు 30 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణంలో ఎన్జీ కళాశాలలో శనివారం జిల్లా లీగల్ అథారిటీ సర్వీసెస్, నల్గొండ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ర్యాగింగ్, మాదకద్రవ్యాలు, డ్రగ్స్ మరియు చట్టాలపై అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా నల్గొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం నాగరాజు పాల్గొని మాట్లాడారు విద్యార్థులు తమ లక్ష్యాలను ఎంచుకోవాలని క్రమశిక్షణ నిబద్ధతగా చదువుపై ఏకాగ్రత ఉండాలని తల్లిదండ్రుల ఆశయాలను సాధించాలని నిరంతరం చట్టాలపై అవగాహన చేసుకుంటూ మంచి వ్యక్తిగా తయారు కావాలని కళాశాలలో ర్యాగింగ్, మాదకద్రవ్యాలు డ్రగ్స్ కు విద్యార్థులు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి దుర్గ ప్రసాద్, న్యాయమూర్తి పురుషోత్తం రావు, అధ్యక్షులు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కట్టనంత రెడ్డి, బార్ అసోసియేషన్ ప్రధాన మంద నగేష్, ఎన్జీ కళాశాల ప్రిన్సిపల్ సముద్రాల ఉపేందర్, ఎక్సైజ్ సీఐ ప్రసాద్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్యలో ఘనంగా వినాయక పూజలు



**చౌటుప్పల్.ఆగస్టు 30. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో నాలుగవ రోజు పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన గణపతి ప్రతిమ వద్ద విద్యార్థులు, ఉపాధ్యాయులు గణపతి పూజలను భక్తిశ్రద్ధలతో విజయవంతంగా పూర్తి చేశారు. గణపతి పూజలకు ముఖ్య శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం టి సతీష్ ముఖ్యఅతిథిగా పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులలో భక్తి భావం పెరిగి, సంస్కృతి సంప్రదాయాల పట్ల గౌరవం పెరుగుతుందన్నారు. పూజ అనంతరం అందరికీ తీర్థ ప్రసాదాలను వారి చేతుల మీద అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ వెంకటరెడ్డి, ప్రిన్సిపాల్ శ్వేతా బౌన్స్,డీన్ దుర్గాప్రసాద్, జోనల్ వ్యాయామ ఉపాధ్యాయులు అయోధ్య, ప్రైమరీ ఇన్చార్జి పరమేశ్వరి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పాలకూరి నరసింహ గౌడ్ రమాదేవి దంపతులు భక్త మార్కండేయ దేవాలయానికి యాంపిల్ వైర్ సౌండ్ సిస్టం అందజేత

50 వేల వ్యయంతో

సన్మానించి జ్ఞాపికను అందజేసిన కమిటీ సభ్యులు




**మునుగోడు, ఆగష్టు 30(ప్రభాత సూర్య):** మునుగోడు మండల కేంద్రంలోని భక్తమార్కండేయ దేవాలయముకు మునుగోడు మాజీ కో ఆప్షన్ సభ్యులు పాలకూరి నరసింహ గౌడ్ రమాదేవి దంపతులు 50 వేల రూపాయల వ్యయంతో కొనుగోలు చేసిన యాంపిల్ వైర్,సౌండ్ సిస్టం బాక్సులు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయములో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. దేవస్థానం అధ్యక్షులు కొంగరీ కృపానంద్ తోపాటు కమిటీ సభ్యులకు యాంపిల్ వైర్ సిస్టమ్ అందజేశారు...ఆలయ కమిటీ సభ్యులు పాలకూరి నరసింహ గౌడ్ ను సన్మానించి జ్ఞాపికను అందజేశారు..ఆలయ కార్యదర్శి పగిడిమర్రి ప్రభాకర్,ప్రచార కార్యదర్శి రావిరాల కుమారస్వామి,పద్మశాలి సంఘం మిరియాల వెంకటేశం,ఆలయ అర్చకులు తిరందాసు ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు...

## వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం



**చిట్యాల, ఆగష్టు 30(ప్రభాత సూర్య):** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక ముత్యాలమ్మ గూడెం నందు వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాదన్న వితరణ కార్యక్రమం జరిగినది ఇట్టి కార్యక్రమానికి అన్న ప్రసాద దాతలుగా కంచర్ల వెంకటేశ్వర్లు, కంచర్ల ఈశ్వరయ్య అన్నదానం చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి , వనమా వెంకటేశ్వర్లు,జగిని బిక్షం రెడ్డి, గంట శ్రీనివాస్ రెడ్డి, జిట్ట చంద్రకాంత్ , శ్రీ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు.శంకర్, కృష్ణ, భాను, శంకర్, మల్లేష్, నరసింహ, అశోక్, అశోక్, శ్రీకాంత్, ధ్రువ కుమార్, గణేష్, ప్రశాంత్, శివ, కార్తీక్, వినయ్ తదితరులు పాల్గొన్నారు

## గణనాథుడికి ఘనంగా పూజలు నిర్వహించిన జిల్లా గణేష్



**కూకట్ పల్లి, ఆగస్ట్ 30 (ప్రభాత సూర్య) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో గల ఆల్విన్ కాలనీ పేస్ 2, పీజేఆర్ నగర్, జయసెంకర్ కాలనీ, మహంకాళి నగర్, రాజీవ్ గాంధీ నగర్ వినాయక నవరాత్రుల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరేళ్ల శ్రీనివాస్ పట్వారీ శశిధర్ తో ఫాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ విఘ్నేస్వరుణ్ణి దర్శించుకొని తదనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక నవరాత్రులు అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతోపాటు అన్నదానం కార్యక్రమంలో నేను పాల్గొనడం అదృష్టంగా భవిస్తూ మన అందరిపైన ఆ వినాయకుడి చల్లని చూపు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, శ్రీనివాస్ రాజు, అనిత, కృష్ణరెడ్డి, గుడ్ల శ్రీనివాస్, రవి, మజర్, మురళి, బాబ్జి, సూరిబాబు, దుర్గ లాలన్, సాయి, కార్తీక్, వెంకటకృష్ణ, రెహమాన్, షఫీ, హహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథులను దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి




**కూకట్ పల్లి, ఆగస్ట్ 30 (ప్రభాత సూర్య) :** కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ గుడ్ సెట్ రోడ్ లో బాబు జగ్జీవన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా బాబు జగ్జీవన్ యూత్ అసోసియేషన్ గణేష్ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు శుక్రవారం రాత్రి బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి, రాష్ట్ర కార్మిక నాయకుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని గణనాధుని కోరడం జరిగిందని అన్నారు. అలాగే వినాయక మండపాల వద్ద ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ నిమజ్జనం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు అధ్యక్షులు, గురజాల రమేష్, బాలకృష్ణ, బాలు, కన్న, కాలనీ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ యాదయ్య సహకారంతో విద్యార్థులకు మెరుగైన విద్య.

**తల్లితండ్రుల జ్ఞాపకార్థం డిజిటల్ విద్యకు ప్రోత్సాహం.**
**విద్యనేర్పిన పాఠశాల ఋణం తీర్చుకుంటున్న దంపతులు.**
**దళిత కుటుంబంలో పుట్టి..ఎన్నో సేవలకు ముందడుగు..**
**కృతజ్ఞతలు తెలిపిన పిల్లల తల్లితండ్రులు, ఉపాధ్యాయులు.**







**నల్లగొండ(ప్రభాత సూర్య):–** తాను పుట్టిపెరిగిన గ్రామంలో, విద్యను నేర్పి, ఉన్నత స్థానంలో నిలిపిన పాఠశాలకు, గురువుల ఋణం తీర్చుకునే కార్యక్రమాలు చేస్తున్నారు, రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కోరెంక యాదయ్య... కోరెంక అనేది ఆయన ఇంటి పేరైనప్పటికి, ఉన్నత చదువులు ఆయనను సమాజంలో టీచర్ యాదయ్యగా నిలబెట్టింది. పుట్టింది పేద కుటుంబంలో అయినా..ఆయన పట్టుదల ప్రభుత్వ ఉద్యోగం సాధించడంలో తోడ్పాటయింది. విద్యకు పేద, కుల, మత, వర్గబేధాలు లేవని ఈయనను చూస్తే నిజమనిపిస్తుంది. రాంరెడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో, చిన్నప్పటి నుండే విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించాలని ఆయన పూనుకున్నారు. అనుకున్నదే తడవుగా, ఆయన కుమారుల సహకారంతో, ఏఎల్ఎక్స్ ప్రోగ్రాం ప్రారంభించేందుకు ముందుకు వచ్చారు. వాటికోసం అయ్యే ఖర్చును మొత్తాన్ని భరించేందుకు సిద్దపడ్డారు. వెంటనే తన తల్లితండ్రుల పేరున కంప్యూటర్లు ఇప్పించి అందరికి ఆదర్శంగా నిలిచారు. ౹– ఎవరీ టీచర్ యాదయ్య. నల్లగొండ జిల్లా, మర్రిగూడ మండలం, రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కోరెంక నర్సింహ ఎల్లమ్మలకు యాదయ్య జన్మించాడు. మొదటి నుండే వీరిది పేద కుటుంబ కావడంతో, ఈయనతో పాటు అక్క రాములమ్మ, తమ్ముడు చిన్న యాదయ్యల పోషణ ఆ కుటుంబానికి మరింత భారంగా మారింది. ఒక పూరి గుడిసెలో నివాసం ఉంటూ, ఆయన తల్లిదండ్రులు కూలి పనులు చేసుకునేవారు. పిల్లలను చదివించాలని తల్లిదండ్రులకు కోరిక ఉన్నప్పటికీ, పేదరికం వారిని వెక్కిరించింది. బ్రతుకు బండి నడవాలంటే, ఏదో ఒక పని చేసుకోవాలని.. అదే గ్రామానికి చెందిన పెద్ద వెంకట్ రావు బర్లకాడి జీతగాడిలా మారాడు టీచర్ యాదయ్య. యజమాని చేతిలో దెబ్బలు తిన్న ఆయన జీవితం, విద్యవైపు నడిపించింది. స్కూల్ కు వెళ్ళడానికి బట్టలు లేని సమయంలో, తండ్రి అప్పు చేసి మరి బట్టలు తీసుకున్న రోజులు టీచర్ యాదయ్య మరిచిపోలేదు.రెండో తరగతి రాంరెడ్డిపల్లిలో, ఐదవ తరగతి తానేదార్పల్లిలో చదువుకున్నాడు. ఆదివారం సెలవుల సమయంలో భీమనపల్లిలో మిరప కోయడానికి, గొర్లకాపరిగా మారి, ఎనమిదవ తరగతి వరకు చదువు పూర్తి చేసాడు.

ఇదిలా ఉండగా ఏడవ తరగతిలో, తండ్రి మరణం తీరని దుఃఖాన్ని మిగిల్చడమే కాక, విద్యాభ్యాసం అంధకారంగా మారింది. ఎటు వెళ్లలేని సమయంలో చదువుపై ఆయన ఆసక్తి, సరస్వతి వైపు నడిపించింది. ౹ బట్టపోతు నరసమ్మ రామలచ్చయ్యల తోడ్పాటు. టీచర్ యాదయ్య పెద్దనాన్న కూతురు, బట్టపోతు నరసమ్మ రామలచ్చయ్యలు, ఆపై చదువులకు తోడ్పాటును అందించారు. వారి సొంత గ్రామమైన వెల్మకన్నెకు తీసుకొని వెల్లిన ఆ దంపతులు, వెల్మకన్నె హాస్టల్ లో చేరిపించారు. ఆదివారం వారివద్దే ఉంటూ, వ్యవసాయ పనులు చేసుకుంటూ వారికి సహాయంగా ఉండేవారు టీచర్ యాదయ్య. రుచి లేని, పురుగు పట్టిన అన్నంతో పస్తులు ఉన్న రోజులను, యాదయ్య ఇప్పటికి మరువలేదు. తగిన పోషణ లేక ఆరోగ్యం దెబ్బతినడం సవాళ్ళగా మారిన రోజుల్లో చదువుకోవాలన్న తపన ఆయనను ఎన్నో కష్టాలను ఎదురుకునే శక్తిని అందించింది. 1987లో ద్వితీయ శ్రేణిలో పదవ తరగతి పూర్తి చేసి, ఇంటర్ చదువులకై, నల్లగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరారు. అక్కడ కూడా కష్టాలు వెంటే వచ్చాయి. రూమ్ కిరాయిలు, తిండి, బట్ట, ఫీజులు, పుస్తకాల కోసమై కూలిగా మారిన రోజులు నెమరేసుకుంటున్నారు యాదయ్య. కిరాణం షాపుల్లో, హోటల్స్, లాడ్జీలు, ఉప్పరి పనులు చదువుకై వారు చేసిన పనులు పోరాటమనే చెప్పుకోవాలి. కన్నతల్లి ఎల్లమ్మ దీవెనతోనే ఉన్నత చదువులు తండ్రి లేని యాదయ్యకు తల్లి ఎల్లమ్మనే అంతాతానై చూసుకుంది. దొరల దగ్గర జీతం ఉన్న ఎల్లమ్మ, దొరికిన ప్రతి గింజ, వచ్చిన ప్రతి రూపాయి ఆయన చదుకై వెచ్చించింది. ప్రతి సారి కన్నీళ్లతో కొడుకును సాగనంపే తల్లిపడిన కష్టానికి ఋణం తీర్చుకోవాలని, చదువుపై కసి పెంచుకొని చదవసాగాడు. ఈ సమయంలో ఉపాధ్యాయులు, లెక్చలర్లు ఫీజులు కట్టి ప్రోత్సహించారు. తెలుగు పండిత శిక్షణ పూర్తి చెయ్యడానికి తన వద్ద డబ్బులు లేకపోవడంతో, ఆయన క్లాస్మెట్ అరుణ భారతి ఆర్థిక భరోసాను అందించారు. తనకు ఆయన ఎప్పటికి ఋణపడి ఉంటారనేది చిన్నమాటే. డిగ్రీలో ప్రధమ శ్రేణిలో ఆయన పట్టా పొంది ప్రథమ మెట్టును అధిరోహించారు. 1996లో ఆయన కళ సాకారం. పీజీ ఎంట్రెన్స్ లో ఉస్మానియా పరిధిలో మొదటి ర్యాంక్ సాధించిన ఆయన, పీజిని కొనసాగిస్తూనే ఉపాధ్యాయ పరీక్షలకు హాజరయ్యేవారు. ఆయన పట్టుదల ముందు, ఆశయం తలదించుకుంది. 1996 జులై 18న ఉపాధ్యాయ ఉద్యోగాన్ని సాదించాడు. తాను ఎక్కివచ్చిన పేదరికం మెట్లను, అనుభవాలుగా పేర్చుకొని టీచర్ యాదయ్యగా మారాడు. అప్పటి నుండి ఏదో ఒక రకంగా, తన వద్ద చదువుతున్న విద్యార్థులకు తోచిన సహాయం చేస్తూ, అందరికి సేవలు అందిస్తునే ఉన్నాడు.౹– ఆయన బాటలోనే కుటుంబం టీచర్ యాదయ్య బాటలోనే ఆయన కుటుంబ సభ్యులు నడుస్తున్నారు.. సతీమణి పద్మావతి కూడా ఉపాధ్యాయురాలే.. భర్త యాదయ్యను అనుసరిస్తూ, అందిస్తున్న సహకారాలలో వెన్నంటే ఉన్నారు. పెద్ద కుమారుడు రోహిత్ వర్మ, బెంగుళూరులో కోలికం కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. చిన్న కుమారుడు సిద్దార్థవర్మ ఆస్ట్రేలియాలో, ఎమ్మెస్సి ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు.. కడుపున పుట్టిన పిల్లలు కూడా ఆయన మార్గంలోనే నడుస్తూ, సేవా కార్యక్రమాలు చేస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా కోరెంక యాదయ్య మాట్లాడుతూ, మనకు అది లేదు ఇది లేదు అని వెనకడుగు వెయ్యకుండా, పట్టుదలతో పని చేస్తూ, ఏకగ్రతతో సాధిస్తే సాధ్యం కానిది ఏమి లేదని సూచించారు. నేటి యువత చెడు వ్యాసనాలకు బానిస కాకుండా, కన్నతల్లితండ్రులకు, పుట్టిన ఊరికి పేరు తెస్తూ, అందరికి ఆదర్శంగా ఉండాలని సూచించారు.

## ఓటర్ల జాబితా పై పార్టీ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం



**సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 30( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల స్థాయి రాజకీయ పార్టీ ప్రతినిధులతో, శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రమోద్ కుమార్ అధ్యక్షతన సర్పంచ్, వార్డ్ సభ్యుల పోలింగ్ స్టేషన్లు, ఓటర్ల జాబితాపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.260 పోలింగ్ స్టేషన్ , 40096 ఓటర్లు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలుపగలరు. సెప్టెంబర్ 2న ఫైనల్ లిస్ట్ వెలబడుతుంది అన్నారు.ఈ సమావేశంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ ఉప్పల నాగరాజు, మన్నె నరసింహారెడ్డి, బిఆర్ఎస్ నర్రి నరసింహ, సిపిఐ మల్లారెడ్డి, టీడీపీ సుబ్బారావు, బీజేపీ సూర్వి రాజు గౌడ్, దోనూరి వీరా రెడ్డి ప్రతినిధులు, ఎంపీవో ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గోపీనాథ్‌కు అసెంబ్లీ నివాళి

**హైదరాబాద్ :** దివంగత బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు తెలంగాణ శాసనసభ నివాళి అర్పించింది. జూబ్లీహిల్స్ శాసనసభ్యుడు గోపీనాథ్ మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా పలువురు నేతలు గోపీనాథ్ తో తమకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మాగంటి గోపీనాథ్‌తో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. "రాజకీయంగా మా పార్టీలు వేరైనా, గోపీనాథ్ నాకు మంచి మిత్రుడు. ఆయన చూడటానికి చాలా క్లాస్‌గా కనిపించినా, జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఆయనో అసలైన మాస్ లీడర్" అని సీఎం కొనియాడారు. వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నేతగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. ఆయన మరణం కుటుంబానికి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. గోపీనాథ్ రాజకీయ, సినీ ప్రస్థానాన్ని రేవంత్ రెడ్డి సభకు వివరించారు. విద్యార్థి దశ నుంచే చురుగ్గా ఉన్న ఆయన, 1983లో తెలుగుదేశం పార్టీతో రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. ఉమ్మడిఆంధ్రప్రదేశ్‌లో 1985 నుంచి 1992 వరకు తెలుగు యువత అధ్యక్షుడిగా, హుడా డైరెక్టర్‌గా, జిల్లా వినియోగదారుల ఫోరం సభ్యుడిగా పలు పదవులు చేపట్టారని గుర్తుచేశారు. ఎన్టీఆర్‌కు వీరాభిమాని అయిన మాగంటి, సినీ రంగంలో నిర్మాతగా కూడా రాణించారని పేర్కొన్నారు. 'పాతబస్తీ', 'రవన్న', 'భద్రాద్రి రాముడు', 'నా స్టైలే వేరు' వంటి నాలుగు చిత్రాలను ఆయన నిర్మించారని వెల్లడించారు.మరోవైపు శాసనమండలిలో మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఎమ్మెల్సీ మాగం రంగారెడ్డి మృతి పట్ల సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టి నివాళులర్పించారు. అనంతరం అసెంబ్లీని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలిని చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆదివారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

## అంకిత భావానికి మారుపేరు అబ్దుల్ హాఫీజ్

**12 ఏళ్లు ఉపాధ్యాయునిగా 18 ఏళ్లు సబ్ ట్రెజరీ అధికారిగా సేవలు**
**30 ఏళ్ల సర్వీస్ అనంతరం నేడు పదవి విరమణ**



**ఖమ్మం(సూర్య ప్రతినిధి)** ఉమ్మడి ఖమ్మం జిల్లా వర రామచంద్రపురంలో ఓ సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించిన షేక్ అబ్దుల్ హాఫీజ్ ఉపాధ్యాయునిగా ట్రెజరీ అధికారిగా 30 ఏళ్ల ఉద్యోగ జీవితం పూర్తి చేసి నేడు విరమణ చేయుచున్నారు. ఆయన ప్రాథమిక విద్య అంతా వర రామచంద్రాపురం లో పూర్తి చేయగా ఏడు నుండి పదవ తరగతి వరకు ఖమ్మం నయ బజార్ హైస్కూల్లో చదివారు. అనంతరం ఖమ్మం శాంతి నగర్ ఎఎస్ఆర్ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. ఖమ్మం ఎస్ ఆర్ అండ్ బిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం పూర్తి చేసి ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో హైదరాబాద్ షాద్ నగర్ కాలేజీలో బిఈడి చేసిన అనంతరం డీఎస్సీలో ఎస్జీటీగా ఎంపికైనారు. మొదట ఎస్జిటి ఉపాధ్యాయునిగా కొత్తగూడెం రామవరం ప్రాథమిక పాఠశాలలో పనిచేశారు. అనంతరం బదిలీపై ఖమ్మం మోమినాన్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేశారు. అనంతరం పదోన్నతితో స్కూల్ అసిస్టెంట్ గా కూసుమంచి మండలం నేలపట్లలో ఇంగ్లీష్ ఉపాధ్యాయునిగా పనిచేశారు.అదే సమయంలో గ్రూపు- 2 ఎంపికై ట్రెజరీ శాఖలో సీనియర్ అకౌంటెంట్ గా ఇల్లెందులో పనిచేశారు. పదోన్నతిపై మహబూబాబాద్ సబ్ ట్రెజరీ అధికారిగా జిల్లా కార్యాలయంలో అత్యధిక కాలం 8 ఏళ్లు పనిచేశారు.2024 జులై లో నేలకొండపల్లి సబ్ ట్రెజరీ గా బాధ్యతలు నిర్వర్తించారు. సరిగ్గా నేలకొండపల్లిలో సంవత్సరం పనిచేసి ఉద్యోగ ఉపాధ్యాయ రిటైర్డ్ ఉద్యోగుల అభిమానం చూరగున్నారు. 30 ఏళ్ల ఉద్యోగ జీవితంలో 12 ఏళ్లు ఉపాధ్యాయ వృత్తిలో 18 ఏళ్లు సబ్ ట్రెజరీ ఉద్యోగిగా విశేష సేవలు అందించారు.2025 ఆగస్టు 15న ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రం అందుకున్నారు.నేడు పదవి విరమణ చేయుచున్నారు.

## పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య శిబిరం అభినందనీయం

**-ఆర్.కే, కామినేని ఆస్పత్రులు, చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలు**
**-కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ...**
**-ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవాటు చేసుకోవాలి...**
**-ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**





**చౌటుప్పల్.ఆగస్టు 30. ప్రభాత సూర్య :** నిరంతరం పట్టణ పరిశుభ్రతలో ప్రాధాన్యం చూపిస్తూ శ్రమిస్తున్న పురపాలక సంఘం పారిశుద్ధ కార్మికులకు, సిబ్బందికి చావా ఫౌండేషన్ వారు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని లక్కారం జయశ్రీ ఫంక్షన్ హాల్ లో చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి సహకార ఆధ్వర్యంలో పురపాలక సంఘం పారిశుధ్య కార్మికులకు, సిబ్బందికి ఆర్కె ఆసుపత్రి, కామినేని ఆసుపత్రి, చావా ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో 123వ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. చౌటుప్పల్ పట్టణ ప్రజలను కంటికి రెప్పల కాపాడుతూ పట్టణాన్ని పరిశుభ్ర పరచడంలో ముఖ్యపాత్ర పోషించి వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేస్తున్నటువంటి కార్మికులకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం మొట్టమొదటిసారిగా చూస్తున్నానని అన్నారు. ప్రజలకు సేవ చేసే వ్యక్తులకు వైద్య శిబిరం నిర్వహించడం మంచి శుభ పరిణామం అన్నారు. మున్సిపల్ కార్మికులు బాగుంటేనే పట్టణ ప్రజలు బాగుంటారన్నారు. ప్రభుత్వమే అన్ని చేయాలంటే కాదని ప్రతి ఒక్కరు సామాజిక స్పృహ తోటి సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.తాను శాసనసభ్యుడుగా కాకుండా ఒక స్నేహితుడిగా, వ్యక్తిగా ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. మానవసేవయే మాధవసేవ అని అన్నారు. పదవి అనేది శాశ్వతం కాదని, మన వ్యక్తిత్వం సేవ చేయాలనే గుణం కలిగి ఉండటం శాశ్వతమన్నారు. మున్సిపల్ సిబ్బందికి ఉచిత వైద్యం అందించాలనే సంకల్పంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినటువంటి మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాం రెడ్డిని , చావా ఫౌండేషన్ వారిని, వైద్యులను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి అభినందించారు.అలాగే పారిశుధ్య కార్మికులకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా కూడా తమ వంతు సాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులైన 31 మందికి తన చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. అనంతరం వైద్య బృందం మున్సిపల్ కార్మిక సిబ్బందికి వైద్య పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి ఉచిత మందులను అందజేశారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన డాక్టర్స్ బృందంను మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి,ఎమ్మార్వో మీరాబాయి,మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్,మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహగౌడ్, మోగుదాల రమేష్ గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కొయ్యాడ సైదులు గౌడ్ ,బత్తుల విప్లవ కుమార్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు,అధికారులు, ఆర్పీలు పాల్గొన్నారు.

## నాల్స ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు

**ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం నాగరాజ్**



**నల్గొండ ఆగస్టు 30 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణంలో ఎన్జీ కళాశాలలో శనివారం జిల్లా లీగల్ అథారిటీ సర్వీసెస్, నల్గొండ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ర్యాగింగ్, మాదకద్రవ్యాలు, డ్రగ్స్ మరియు చట్టాలపై అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా నల్గొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం నాగరాజు పాల్గొని మాట్లాడారు విద్యార్థులు తమ లక్ష్యాలను ఎంచుకోవాలని క్రమశిక్షణ నిబద్ధతగా చదువుపై ఏకాగ్రత ఉండాలని తల్లిదండ్రుల ఆశయాలను సాధించాలని నిరంతరం చట్టాలపై అవగాహన చేసుకుంటూ మంచి వ్యక్తిగా తయారు కావాలని కళాశాలలో ర్యాగింగ్, మాదకద్రవ్యాలు డ్రగ్స్ కు విద్యార్థులు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి దుర్గ ప్రసాద్, న్యాయమూర్తి పురుషోత్తం రావు, అధ్యక్షులు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కట్టనంత రెడ్డి, బార్ అసోసియేషన్ ప్రధాన మంద నగేష్, ఎన్జీ కళాశాల ప్రిన్సిపల్ సముద్రాల ఉపేందర్, ఎక్సైజ్ సీఐ ప్రసాద్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పలు వినాయక మండపాలను దర్శించిన

**యలమంచి ఉదయ్ కిరణ్...**



మియాపూర్ ప్రభాత సూర్య :వినాయక చవితి శుభావసరాన్ని పురస్కరించుకుని మియాపూర్ ప్రాంతంలో గణేశ్ చతుర్థి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ మరియు యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ నాయకులు దినేశ్ గౌడ్, వినోద్ చౌదరి, శరత్ తదితరులతో కలిసి పాల్గొన్నారు.టి.ఎన్. నగర్‌లో అవిగ్నా యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేశ్ పూజలో ఆయన పాల్గొనగా, ఆలయ కమిటీ ఘనంగా సత్కరించి ప్రత్యేక పూజ నిర్వహించింది. ఈ సందర్భంగా స్థానిక యువత, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. అలాగే మియాపూర్ న్యూ కాలనీ స్ట్రీట్%–%4 శ్రీ సాయి యూత్ ఉత్సవ కమిటీ నిర్వహించిన గణేశ్ పూజలోనూ యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొని సత్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, యువత, స్థానిక భక్తులు విశేషంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో శరత్, దినేశ్ గౌడ్, వినోద్ చౌదరి, శ్రీనివాస్, కార్తీక్, వంశీ, నాగసాయి, రత్నాచారి, వినోద్, ప్రసాద్, ధీరజ్, శ్రీరామ్, నిశాంత్, నాగరాజు, వీరబద్రం, సుబ్బారావు, బాబు, ఈశ్వర్, బాబు , సింహాచలం, నాని, పూర్ణ, హనుమంత్, నవీన్, మహేష్, అశోక్, ప్రవీణ్, సాయి యాదవ్, రవి, సోను, దత్తు, పండ్యా, సిద్ధార్థ్, రతన్, శివ, బాబ్లూ, గజానంద్, విజయ్, కృష్ణ, సాయి, విశాల్, గౌతమ్, హరి, శ్రవణ్, తులసి చౌదరి, నరేష్, రాజు , అభిజీత్, సంతోష్, పావన్, వంశీ, మధు తదితరులు మరియు అవిగ్నా యువత, భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## నగరంలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ::

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**దోమల నియంత్రణకు రెగ్యులర్ గా ఫాగింగ్ చేయాలి.**

**గోదావరిఖని :** రామగుండం కార్పొరేషన్ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి,జిల్లా కలెక్టర్. నగరంలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం రామగుండం మున్సిపల్ కార్యాలయంలో కార్పొరేషన్ పని తీరు పై రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నగరంలో పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని అన్నారు. రోడ్ల పై చెత్త ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, చెత్త సేకరణ సరైన షెడ్యూల్ ప్రకారం జరగాలని అన్నారు. దోమల నియంత్రణ కోసం ప్రతి రోజు రామగుండం నగరంలో ఫాగింగ్ తప్పనిసరిగా చేయాలని, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో ఎక్కువ సార్లు ఫాగింగ్ చేయాలని అన్నారు.నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. నగరంలో అవసరమైన చోట రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం రాజ్య లక్ష్మి కాలనీలోని హస్టల్స్ ను, ఓల్డ్ పంప్ హౌస్ రోడ్ ఏరియా లను పరిశీలించిన కలెక్టర్ వరదల వల్ల ఎటువంటి నష్టం జరగకుండా చూడాలని అన్నారు.అనంతరం కలెక్టర్ 5 ఇంక్లైన్ కాలనీలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపి, ఫార్మసీ, పరిశీలించి ఫీవర్ కేసులకు శాంపిల్స్ రోజు ఎన్ని సేకరిస్తున్నారని, టీబి సర్వే ఎలా జరుగుతుంది, తదితర వాటిపై ఆరా తీశారు. జ్వరంతో బాధపడే వారికి అవసరమైన సీజనల్ వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఈఈ మున్సిపల్ రామన్, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ నవీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఆదివారం ఉదయం 9 గంటలకు అసెంబ్లీ ప్రారంభం అవుతుంది. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై ఘోష్ కమిటీ ఇచ్చిన నివేదికపై అసెంబ్లీలో చర్చించబోతున్నారు. ఈ చర్చ ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై ప్రభుత్వం నిర్ణయించనుంది. ఈ సమావేశంలో అసెంబ్లీ సమావేశాలను ఎన్ని రోజులు నిర్వహించాలి? ఏయే అంశాలపై చర్చించాలి? అనేదానిపై నిర్ణయం తీసుకోనున్నారు. శాసనమండలి కూడావాయిదా పడింది. మరోవైపు, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతిపై అసెంబ్లీలో సంతాపం ప్రకటించారు

## అసెంబ్లీకి రాను : రాజగోపాల్ రెడ్డి

**హైదరాబాద్ :** కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరో సంచలన ప్రకటన చేశారు. మద్ధతుదారులతో అసెంబ్లీకి వచ్చిన ఆయన ఇకపై సభకు రానని అన్నారు. ప్రజలంతా వరద కష్టాల్లో ఉన్నారని వారికి అండగా ఉండాలనే ఉద్ధేశంతో ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు తెలిపారు. చాలా కాలంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా స్టేట్మెంట్స్ చేస్తూ వస్తున్నారు. మంత్రి పదవి ఆశించి భంగపడిన కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రెషర్ పాలిటిక్స్‌కు మరింత పదును పెట్టారు. అందులో భాగంగా అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉండబోతున్నట్టు ప్రకటించారు. ప్రజలంతా వరద కష్టాల్లో ఉన్నారని వారికి అండగా ఉంటానంటూ వెల్లడించారు. ఓవైపు రాష్ట్రాన్ని వరదలు ముంచెత్తితే వాటిని పట్టించుకోకుండా అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయడం

# దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాల నిర్ధారణ శిబిరం

**చౌటుప్పల్.ఆగస్టు 30. ప్రభాత సూర్య:** ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టించే ప్రతిభ వారిలో దాగి ఉంటుందని చౌటుప్పల్ మండల విద్యాధికారి గురవారావు అన్నారు. కృత్రిమ అవయవాల నిర్మాణ తయారీ సంస్థ, సమగ్ర శిక్షా సంయుక్త నిర్వహణలో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణంలోని భవిత కేంద్రంలో డివిజన్ లోని ఐదు మండలాలలో ఉన్న దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాల నిర్ధారణ శిబిరంను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఈ గురువారావు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ...దివ్యాంగ పిల్లలను ప్రేమతో చూసుకోవాలని తల్లిదండ్రులను కోరారు. దివ్యాంగ విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను వినియోగించుకోవాలని ఆయన కోరారు.పరీక్షలు నిర్వహించిన విద్యార్థులకు త్వరలో నిర్వహించబోయే అలింకో పంపిణీ శిబిరంలో ఉచితంగా ఉపకరణాలను పంపిణీ చేయనున్నట్టు వివరించారు. నిత్య జీవితంతోపాటు విద్యాభివృద్ధికి, స్వయం ఆధారిత జీవనానికి ఉపకరణాలు వినియోగించు కోవాలని కోరారు. చౌటుప్పల్, నారాయణ పురం, పోచంపల్లి, వలిగొండ, రామన్నపేట మండలాల నుంచి మొత్తం మంది విద్యార్థులను పరీక్షించి వివిధ రకాల ఉపకరణాలు ఇవ్వడానికి ఎంపిక చేశారని తెలిపారు. అనంతరం సహిత విద్య కోఆర్డినేటర్ పెసరు 37 మంది విద్యార్థులకు జిల్లా కేంద్రం దూరంగా ఉండటం వల్ల ఈసారి చౌటుప్పల్ ప్రాంతంలోనే ఆలింకో శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల విద్యాధికారి ఈ గురువారావు,సంస్థాన్ నారాయణపురం మండల విద్యాధికారి శ్రీనివాస్, బంగారిగడ్డ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారయ్య, ఆలింకో వైద్య నిపుణులు స్వరాజ్ మహాపాత్ర, యోగేష్ ప్రతాప్ సింగ్, వైద్యాధికారి లింగా,ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులు భాస్కర్, నరేష్,సహిత విద్యా బోధకులు రామచంద్రు,రజని, సుధామణి, జంగమ్మ, కమల,సుజాత తదితరులు పాల్గొన్నారు.




# భువనగిరి మండల వ్యాప్తంగా ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలి

నాగిరెడ్డిపల్లి నందనం గ్రామాల మధ్యనున్న జాతీయ రహదారిపై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మాణం చేయాలి

భూ పంపిణీ నిషేధాన్ని ఎత్తివేసి పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా



**భువనగిరి, ఆగష్టు 30( ప్రభాత సూర్య )**ఐభువనగిరి మండల వ్యాప్తంగా ఉన్న లింకు రోడ్లు, కాలువల పైన బ్రిడ్జిలు, మురికి కాలువలు, వీధిలైట్లు లాంటి ప్రజా సమస్యలను తక్షణం పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాగిరెడ్డిపల్లి నందనం గ్రామాల మధ్యన జాతీయ రహదారిపై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మాణం చేపట్టాలని, మండలంలో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేసి పేదలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములకు పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని ప్రభుత్వానికి సూచించారు. శనివారం సిపిఎం భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ప్రజా సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వ వాగ్దానాలను అమలు చేయాలని ధర్నా నిర్వహించిన అనంతరం వివిధ గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ తహశీల్దార్ కి మెమోరం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ బస్వాపురం ప్రాజెక్టుకు రూ.500 కోట్లు కేటాయించి తక్షణం పూర్తి చేసి అన్ని గ్రామాలకు సాగునీరు అందించాలని అన్నారు. మండలంలోని అనాజిపురం, హన్మాపురం, చీమల కొండూరు, ముస్తాలపల్లి, బస్వాపురం గ్రామాలకు సంబంధించిన లింకు రోడ్ల సమస్యను పరిష్కరించాలని అన్నారు. అనాజిపురం జంపల్లి మధ్యన ఉన్న చిన్నేరు వాగు పైన, బస్వాపురంలోని ఉసిల్ల వాగు పైన, ముత్తిరెడ్డిగూడెం లోని బస్వాపురం కాలేశ్వరం కాలువ పైన బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని కోరారు. ఇంకా గ్రామాలలో ఇల్లు లేని పేదలు పెద్ద ఎత్తున ఉన్నారని వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను రాజకీయాల కతీతంగా ఇవ్వాలని సూచించారు. బస్వాపురం ప్రాజెక్టు ద్వారా వివిధ గ్రామాల మధ్య నుండి వెళ్తున్న కాల్వకు తూములు ఏర్పాటు చేసి అన్ని గ్రామాల చెరువులను నింపాలని అన్నారు. ముస్తాలపల్లి గ్రామంలో ఇళ్లపై నుండి ఉన్న విద్యుత్తు లైన్లను తొలగించాలని, ఇంకా గ్రామాలలో పెన్షన్లు రానివారికి, రేషన్ కార్డులు వారికి వెంటనే ఇవ్వాలని, ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేయాలని కోరారు. స్థానిక తహసిల్దార్ సమస్యలపై ఇచ్చిన దరఖాస్తు ఆధారంగా రాజకీయ పార్టీలకు సమావేశాలు జరిపి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలను, ఆందోళనను ఉధృతం చేస్తామని నర్సింహ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఎదునూరి మల్లేశం, కొండ అశోక్, మండల కమిటీ సభ్యులు పాండాల మైసయ్య, మోట ఎల్లయ్య, కొండాపురం యాదగిరి, అబ్దుల్లాపురం వెంకటేష్, మధ్యపురం బాల్ నర్సింహ, మండల నాయకులు వడ్డెబోయిన వెంకటేష్, మచ్చ భాస్కర్, ఎదునూరి వెంకటేష్, బండి శ్రీను, బొల్లెపల్లి స్వామి తోపాటు శ్రీను, మల్లేష్, ఐలయ్య, క్రాంతి, గణేష్, అంజమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్

**చౌటుప్పల్.ఆగస్టు 30.ప్రభాత సూర్య:** అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పదని చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ అన్నారు. శనివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమమును అన్నదాతలైన బత్తుల లక్ష్మయ్య - వరలక్ష్మీ దంపతులు,బత్తుల విప్లవ్ గౌడ్ - వాణి దంపతులు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హిందూ పురాణాల ప్రకారం, దానాల్లో ఉత్తమమైన దానం అన్నదానమని పెద్దలు చెబుతారు, ఎందుకంటే ఒకపూట భోజనం పెట్టి ఆకలితో ఉన్న వారి కడుపు నింపొచ్చు నని,ఇలా ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని చాలా మంది నమ్ముతారని ఈ సందర్భంగా తెలియజేశారు. గణపతి నవరాత్రుల సందర్భంగా అన్నదానం చేయడం నా పూర్వజన్మ సుకృతం అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై యాదగిరి, గౌడ సంఘం నాయకులు అంజయ్య గౌడ్, బత్తుల శ్రీశైలం గౌడ్, సుర్వి నరసింహ గౌడ్, మోగుదాల రమేష్ గౌడ్, బొంగు జంగయ్య గౌడ్, ఉష్కాగుల రమేష్ గౌడ్, ఉడుగు రవి గౌడ్, సంధదగళ్ల సతీష్ గౌడ్, ఉడుగు రమేష్ గౌడ్, ఉడుగు నరసింహ గౌడ్,చెరుకు లింగస్వామి గౌడ్, తొర్పునూరు రవి గౌడ్, తొర్పునూరి లింగస్వామి గౌడ్, మామిడి శివ, చెవగోని మహేష్ గౌడ్, కల్లెం నాగరాజు గౌడ్ అధిక సంఖ్యలో గౌడ కుల బాంధవులు, భక్తులు పాల్గొన్నారు.



# ఐదు తులాల బంగారంతో వినాయక నిమర్జనం

**తుర్కయంజల్,ఆగస్టు 30, ప్రభాత సూర్య :**ఐతుర్కయంజాల్ మాసాబ్‌చెరువు వద్ద వింత ఘటన వెలుగులోకి వచ్చింది. హస్తినాపురానికి చెందిన గిరిజ ఇంట్లో నెలకొల్పిన వినాయకుడిని తుర్కయంజాల్‌లోని మాసాబ్‌చెరువులో నిమజ్జనం చేశారు. అయితే ఆ వినాయకుడి మెడలో రూ. 5 లక్షలు విలువ చేసే బంగారు గొలుసు ఉన్న విషయాన్ని మరిచి, నిమజ్జనం చేశారు. పొరపాటును గుర్తించిన ఆ కుటుంబం నిమజ్జనం ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న అధికారులకు సమాచారం అందించారు. వెంటనే సహాయ చర్యలు మొదలుపెట్టిన అధికారులు జేసీబీ సహాయంతో నిమజ్జనం చేసిన విగ్రహాలను బయటకు తీసి వినాయకుడి మెడలో ఉన్న 5 తులాల బంగారు గొలుసును వెలికి తీశారు. గొలుసును గిరిజన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా అధికారులకు గిరిజ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ నిమజ్జన సమయంలో సరైన జాగ్రత్తలు తీసుకోని విగ్రహాలను నిమజ్జనం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్ఐ వినయ్,ఈఈ సురేష్,వార్డ్ ఆఫీసర్ స్వప్న,శేఖర్,బిల్ కలెక్టర్లు నాగరాజు,ఎల్లయ్య, ప్రవీణ్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.ల



## గట్టుప్పల్ యూత్ అసోసియేషన్ కు నిమజ్జన రథం అందజేత



**గట్టుప్పల్ ప్రభాతసూర్య 30** గట్టుప్పల్ మండల కేంద్రంలో వినాయక నిమజ్జన రథాన్ని 90 వేల రూపాయల వ్యయంతో యూత్ సభ్యులకు తెరటపల్లి మాజీ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం గౌడ్ అందించారు. వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా మండల కేంద్రానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఈ రథాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. నిమజ్జనం రోజున అవసరం ఉన్నవారు ఈ రథాన్ని తీసుకొని ఉపయోగించుకోవచ్చుని, తరువాత తిరిగి గట్టుప్పల్ యూత్ సభ్యులకు అందించాలన్నారు. ఈ సందర్భంగా యూత్ అసోసియేషన్ సభ్యులు మాజీ సర్పంచ్ శ్రీశైలంను అభినందించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం సిపిఎం పార్టీ ఇంటింటి సర్వే



**గట్టుప్పల్ ప్రభాతసూర్య 30** గట్టుప్పల్ మండలం :గ్రామాలలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా సిపిఎం పార్టీ ఇంటింటి సర్వే చేపట్టిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం తెలిపారు. శనివారం మండలంలోని శేర్గూడెం, కమ్మగూడెం గ్రామాల్లో సర్వే నిర్వహించి, పలు వార్డుల ప్రజలను కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేర్గూడెం నుంచి నేర్మాట, నామ్మాపురం, తెరటిపల్లి, మద్దివారిగూడెం గ్రామాలకు లింక్ రోడ్లు ఏర్పాటు చేసి రవాణా సౌకర్యం కల్పించాలని, శేర్గూడెం బజార్లలో సీసీ రోడ్లు, మెయిన్ రోడ్డుకు ఇరువైపులా మురికికాల్వల నిర్మాణం, ఆరు బజార్లకు కాల్వలు, అన్ని స్తంభాలకు వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కమ్మగూడెం గ్రామంలో సీసీ రోడ్లు, మురికికాల్వలు, నాలుగు బజార్లలో సీసీ రోడ్లు, నాలుగు బజార్లలో మురికికాల్వలు తక్షణమే నిర్మించాలని కోరారు. కమ్మగూడెం నుండి వెల్మకన్నెకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని, పంచాయతీ ఆవరణలో వీధుల వెంట పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి, దోమల నివారణకు పిచికారీ మందు పిచికారి చేయాలని, అన్ని స్తంభాలకు వీధిలైట్లు వెలిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వల్లూరి శ్రీశైలం, పబ్బు మారయ్య, మాలిగా శివ, మల్లమ్మ ఎల్లయ్య, కృష్ణయ్య, మద్ది నరసింహ, గుడ్డేటి యాదమ్మ, పోలింగ్కి ప్రశాంత్, గుడ్డేటి ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శాసన మండలిలో నెల్లికంటి సత్యం తొలి ప్రవేశం



**హైదరాబాద్ : ప్రభాత సూర్య 30** సిపిఐ నేత, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మొట్టమొదటిసారిగా శాసన మండలిలో అడుగుపెట్టిన అనంతరం మర్యాదపూర్వకంగా శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సిపిఐ ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి లను కలిశారు. ఈ సందర్భంగా నేతలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నెల్లికంటి సత్యం కొత్త బాధ్యతల్లో విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## తూరక కాశ అభివృద్ధి కై కృషి చేస్తా....

- ఎంపీ నిధులు తురక కాశలకై కేటాయిస్తా....

- ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ కి వినతి పత్రం అందజేసిన-రాష్ట్ర అధ్యక్షుడు బడే సాబ్



**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 30( ప్రభాత సూర్య):** మౌలానా అక్బర్ ఖాన్ సాబ్ ఆధ్వర్యంలో తెలంగాణ తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడేసాబ్ శనివారం ఎంఐఎం పార్టీ అధ్యక్షులు, బారిష్టర్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీని కలిశారు. రాష్ట్రవ్యాప్తంగా తూరక కాశలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను గురించి వివరించారు. తురక కాశలను ప్రభుత్వాలు గుర్తించడం లేదని, తమను ఆదుకోవాలని కోరారు. తురక కాశ సమస్యల గురించి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ... తురక కాశలను తప్పకుండా ఆదుకుంటామని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తురక కాశలకై ఎంపీ నిధులను కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహీం,రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ రంజాన్ సహాబ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు షేక్ కరీం, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు షేక్ మౌలానా, తదితరులు పాల్గొన్నారు

# బిజినెస్

## ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉర్జిత్ పటేల్



అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ)గా ఆర్బీఐ మాజీ గవర్నర్ ఉర్జిత్ పటేల్ నియమితులయ్యారు. కె సుబ్రమణియన్ స్థానంలో నియమితులైన ఆయన భారత్‌తో పాటు పొరుగు దేశాలైన బంగ్లాదేశ్, భూటాన్, శ్రీలంకలకు ప్రాతినిధ్యం వహిస్తారని ఐఎంఎఫ్ వర్గాలు వెల్లడించాయి. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుంచి అర్థ శాస్త్రంలో డిగ్రీ, ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ నుంచి ఎంఫిల్, యేల్ యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్‌లో పీహెచ్‌డీ చేసిన పటేల్ 1990వ దశకం ప్రారంభంలో ఐఎంఎఫ్‌లో పని చేశారు. 2016 సెప్టెంబర్‌లో రఘురామ్ రాజన్ స్థానంలో ఉర్జిత్ ఆర్బీఐ 24వ గవర్నర్‌గా నియమితులయ్యారు. సెంట్రల్ బ్యాంక్ స్వయం ప్రతిపత్తి, మిగులు నిల్వలకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వంతో బహిరంగ వివాదం తలెత్తడంతో వ్యక్తిగత కారణాలను చూపుతూ 2018 డిసెంబరులో ఆయన రాజీనామా చేశారు. కాగా.. ఐఎంఎఫ్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉర్జిత్ నియామకానికి కేంద్రం ఆమోదం తెలపడం విశేషం.

## ఫ్లిప్‌కార్ట్ సేల్‌లో అదిరే ఆఫర్లు.. ఈ ఫోన్లపై సూపర్ డిస్కౌంట్స్




ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్ త్వరలో ప్రారంభం కానుంది. ఈ సేల్‌లో శామ్‌సంగ్, యాపిల్, రియల్ మీ వంటి మొదలైన బ్రాండ్‌ల నుండి ఫోన్‌లను అతి తక్కువ ధరలకే కొనుగోలు చేయవచ్చు. అలాగే ఈసారి ఐఫోన్ 16 పై భారీ డిస్కౌంట్ ఉండనుంది. ప్రముఖ ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ ఫ్లిప్‌కార్ట్ అతిపెద్ద పండుగ సీజన్ సేల్ అయిన బిగ్ బిలియన్ డేస్‌ను త్వరలో ప్రారంభించనుంది. ఈ సేల్ గురించి కంపెనీ అధికారికంగా ప్రకటించింది. గతంలో మాదిరేగానే ఈసారి కూడా స్మార్ట్‌ఫోన్‌లు, గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్స్ వంటి ఉత్పత్తులపై భారీ తగ్గింపులు లభించనున్నాయి. ముఖ్యంగా శామ్‌సంగ్, ఆపిల్, మోటరోలా, రియల్‌మీ వంటి ప్రముఖ బ్రాండ్‌ల ఉత్పత్తులపై కళ్లుచెదిరే ఆఫర్లు ఉంటాయని అంచనా వేస్తున్నారు. ఈ సేల్ కోసం ఫ్లిప్‌కార్ట్ ఒక ప్రత్యేక మైక్రోసైట్‌ను కూడా సిద్ధం చేసింది. ఈ సంవత్సరం సేల్‌ను గతేడాది కంటే పెద్ద ఎత్తున నిర్వహించాలని కంపెనీ భావిస్తున్నట్లు సమాచారం. అయితే ప్రస్తుతం ఏ ఉత్పత్తులపై ఎంత డిస్కౌంట్ ఉంటుంది అనే వివరాలను ఫ్లిప్‌కార్ట్ వెల్లడించలేదు. ఈ సేల్ సాధారణంగా ప్రతి సంవత్సరం దసరా, దీపావళి పండుగ సమయాల్లో జరుగుతుంది. ఈ సేల్‌లో అత్యంత ఆసక్తికరమైన అంశం ఏమిటంటే.. ఆపిల్ ఐఫోన్‌లపై లభించే ఆఫర్లు. ఈ సంవత్సరం విడుదలైన ఐఫోన్ 16 సిరీస్ ధర భారీగా తగ్గుతుందని టెక్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా ఐఫోన్ 16 బేసిక్ వేరియంట్‌ను రూ. 49,999కి కొనుగోలు చేయవచ్చని ట్విట్టర్, రెడ్డిట్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఐఫోన్ 15, ఐఫోన్ 14 సిరీస్‌ల స్టాక్‌ను క్లియర్ చేయడానికి కూడా మంచి ఆఫర్లను ప్రకటించే అవకాశం ఉంది. అలాగే ఈ సంవత్సరం ప్రారంభంలో విడుదలైన శామ్‌సంగ్ గెలాక్సీ ఎస్25 సిరీస్పై కూడా భారీ తగ్గింపులు అందుబాటులో ఉంటాయి. అంతేకాకుండా భవిష్యత్తులో విడుదల కానున్న శామ్‌సంగ్ గెలాక్సీ ఎస్25 ఎఫ్ఈ మోడల్‌ను కూడా ఈ సేల్‌లో మంచి ధరకు కొనుగోలు చేయవచ్చని నివేదికలు చెబుతున్నాయి.

# భారత్‌లో జపాన్ పెట్టుబడుల సునామీ.. ఖనిజ వనరులపై కుదిరిన ఒప్పందం

జపాన్ పెట్టుబడుల సునామీ భారతదేశాన్ని తాకబోతోంది. రెండు దేశాలు తమ ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకున్నాయి. భారత్-జపాన్ మధ్య అనేక ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందాల ప్రకారం, జపాన్ భారతదేశంలో 10 బిలియన్ యెన్లకు పైగా అంటే సుమారు రూ. 5,99,354 కోట్లు పెట్టుబడి పెడుతుంది. ఈ పెట్టుబడి అనేక రంగాలలో ఉంటుంది. వీటిలో పరిశ్రమ, స్వచ్ఛమైన శక్తి, మానవ వనరుల మార్పిడి ఉన్నాయి. జపాన్ పెట్టుబడుల సునామీ భారతదేశాన్ని తాకబోతోంది. రెండు దేశాలు తమ ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకున్నాయి. భారత్-జపాన్ మధ్య అనేక ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందాల ప్రకారం, జపాన్ భారతదేశంలో 10 బిలియన్ యెన్లకు పైగా అంటే సుమారు రూ. 5,99,354 కోట్లు పెట్టుబడి పెడుతుంది. ఈ పెట్టుబడి అనేక రంగాలలో ఉంటుంది. వీటిలో పరిశ్రమ, స్వచ్ఛమైన శక్తి, మానవ వనరుల మార్పిడి ఉన్నాయి. భారతదేశం ఇప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. జపాన్ పెట్టుబడి పెరగడం భారతదేశ సామర్థ్యంపై విశ్వాసానికి సంకేతం. ప్రపంచాన్ని బెదిరించే తప్పు చేయకూడదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇది సందేశం. అమెరికాకు ఎగుమతుల నష్టాన్ని భర్తీ చేసుకునేందుకు భారతదేశం ఇతర దేశాలతో కీలక ఒప్పందాలు కుదుర్చుకుంటోంది. ఈ క్రమంలోనే శుక్రవారం(ఆగస్టు 29) భారతదేశంలో ఒక దశాబ్దంలో 10 వేల బిలియన్ యెన్లను పెట్టుబడి పెట్టాలని జపాన్ లక్ష్యంగా పెట్టుకుంది. కీలకమైన ఖనిజాలు, రక్షణ, సాంకేతికత వంటి అనేక కీలక రంగాలలో సహకారాన్ని పెంచడానికి రెండు



వైపులా ఒక ప్రధాన రూట్‌మ్యాప్ సిద్ధం చేసుకున్నారు. ఈ నేపథ్యంలోనే భారతదేశం-జపాన్ మధ్య ఖనిజ వనరులపై కీలక సహకార ఒప్పందం కుదరడంపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జపాన్‌లో 15వ భారతదేశం-జపాన్ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో జపాన్ ప్రధాన మంత్రి షిగేరు ఇషిబాతో భేటీ కావడం గొప్ప మైలురాయి అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఆర్థిక వ్యవస్థ, ఆరోగ్యం, రవాణా రంగాల్లో భాగస్వామ్యం, సైన్స్ అండ్ టెక్నాలజీ, కీలకమైన ఖనిజాలు, అరుదైన భూమి అంశాలు వంటి బహుళ రంగాలలో సహకరించుకోవడానికి రెండు దేశాల ప్రధాన మంత్రులు కట్టుబడి ఉన్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యంగా ఖనిజ వనరుల రంగంలో జపాన్ ఆర్థిక వ్యవస్థ, వాణిజ్యం-పరిశ్రమల మంత్రిత్వ శాఖతో భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ సహకార ఒప్పందం కుదరడం సంతోషించదగ్గ విషయం అన్నారు కిషన్ రెడ్డి. భారత ప్రభుత్వం నిరంతర ప్రయత్నాలలో ఇది భాగం అన్నారు. ఇది మన ఇంధన భద్రత, జాతీయ భద్రత, ఆహార భద్రతా లక్ష్యాలను సాధించడమే కాకుండా నికర సున్నా ఉద్గార లక్ష్యాలను సాధించడానికి అవసరమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. భారతదేశం వనరులు అధికంగా ఉన్న దేశాలలో కీలకమైన ఖనిజాల కోసం అన్వేషణ ప్రారంభిం చినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. మైనింగ్, ప్రాసెసింగ్ రంగాల్లోఉమ్మడి పెట్టుబడులను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ ఒప్పందం ప్రకారం విధానాలు, నిబంధనలు, కీలకమైన ఖనిజ ప్రాజెక్టుల ఉమ్మడి అభివృద్ధి, మైనింగ్ వేలం, స్థిరమైన లోతైన సముద్ర మైనింగ్, ఖనిజ వెలికితీత, ప్రాసెసింగ్, కీలకమైన ఖనిజాల నిల్వ కోసం ప్రయత్నాలలో ఇతర సంబంధిత సమాచారంతో సహా ఖనిజ వనరులపై రెండు దేశాల మధ్య సమాచార మార్పిడి జరుగనుంది. అదనంగా, రెండు దేశాల మధ్య పరస్పరం లిఖితపూర్వకంగా అంగీకరించిన ఏవైనా ఇతర రకాల సహకారాన్ని కూడా అనుసరించడం జరుగుతుందన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.

## వచ్చే ఏడాది జియో ఐపీఓ




అందరూ ఎదురుచూస్తున్న, భారత చరిత్రలోనే అతిపెద్ద ఐపీఓగా చెబుతున్న రిలయన్స్ జియో పబ్లిక్ ఇష్యూ వచ్చే ఏడాది ప్రథమార్ధంలోనే రానుందని రిలయన్స్ ఇండస్ట్రీస్(ఆర్ఐఎల్) అధిపతి ముకేశ్ అంబానీ స్పష్టం చేశారు. ఐపీఓ కోసం జియో అన్ని విధాలా సిద్ధమవుతోందన్నారు. ఇన్వెస్టర్లకు ఇది అత్యంత ఆకర్షణీయ అవకాశంగా ఉండగలదని శుక్రవారం జరిగిన ఆర్ఐఎల్ వార్షిక సమావేశంలో పేర్కొన్నారు. 2027 కల్లా ఎబిటాను 2022 నాటి రూ.1.25 లక్షల కోట్ల నుంచి రెట్టింపు చేస్తామన్నారు. ఈ సందర్భంగా గ్రూప్‌నకు సంబంధించిన పలు అంశాలను వాటాదార్లతో పంచుకున్నారు. మెటా, గూగుల్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యంతో ఏఐ అనుబంధ సంస్థ 'రిలయన్స్ ఇంటలిజెన్స్'ను ఏర్పాటు చేయనున్నట్లు ముకేశ్ ప్రకటించారు. ప్రతీ ఒక్కరికీ, ప్రతీ చోటకు ఏఐని అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కంపెనీ ఏఐ రెడీ డేటా సెంటర్లను గిగావాట్ పరిమాణంలో నిర్మించనుందని తెలిపారు. భారత్‌కు తదుపరి తరం ఏఐ మౌలిక వసతులను, ఏఐ సేవలను, ఏఐ నిపుణులను అందించడమే రిలయన్స్ ఇంటలిజెన్స్ లక్ష్యాలని స్పష్టం చేశారు. ఆర్ఐఎల్, మెటా కలిసి రూ.855 కోట్ల ప్రాథమిక పెట్టుబడులతో ఒక ఏఐ సంయుక్త సంస్థ(70:30)ను ఏర్పాటు చేయనున్నారు. ఏఐ రెడీ డేటా సెంటర్లను ఏర్పాటు చేయడానికి గూగుల్‌తోనూ ఆర్ఐఎల్ భాగస్వామ్యం కుదుర్చుకుంది. 50 కోట్లకు పైగా వినియోగదారులున్న జియోలో ఎంత మేర వాటా విక్రయం ఉంటుందన్నదనీ ముకేశ్ వెల్లడించనప్పటికీ 10% వాటా అమ్మవచ్చన్న వార్తలున్నాయి. ఆర్ఐఎల్‌కు ప్రస్తుతం జియోప్లాట్‌ఫామ్స్‌లో 66.3% వాటా ఉండగా, ఫేస్‌బుక్‌కు 10%, గూగుల్‌కు 7.7% వాటాలున్నాయి. జియో విలువ 136-154 బి. డాలర్లుగా విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఐపీఓకు వచ్చాక ప్రపంచంలోనే అతిపెద్ద ఆరో టెలికాం కంపెనీగా మారే అవకాశం ఉంది. 2019లో తొలిసారిగా జియో ఐపీఓ గురించి ముకేశ్ ప్రస్తావించారు. 2030 కల్లా 5జీ నుంచి 6జీకి వినియోగదార్లను తీసుకెళతామన్నారు. స్వచ్ఛ ఇంధన వ్యాపారంలో కంపెనీ దూకుడుగా వ్యవహరించనుంది. 2026లో ఒక మెగా బ్యాటరీ గిగా ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనుంది. సింగపూర్ పరిమణంతో పోలిస్తే మూడింతలుండే ఒక సౌర విద్యుత్ ప్రాజెక్టునూ తీసుకురానున్నారు. 2032 కల్లా 3 మిలియన్ టన్నుల హరిత హైడ్రోజన్ సామర్థ్యాన్ని లక్ష్యంగా కంపెనీ పెట్టుకుంది. సౌర, బ్యాటరీ స్టోరేజీ, హైడ్రోజన్.. ఇలా స్వచ్ఛ ఇంధన వ్యవస్థనంతా ఒక గొడుగు కిందకు తీసుకురానున్నట్లు ముకేశ్ తెలిపారు. జామ్ నగర్‌ను 'కొత్త రిలయన్స్, సరికొత్త భారత్'కు ముఖచిత్రంగా మారుస్తామన్నారు.

# వైభవ్ ఆయుశ్ మాత్రే.. అతడే ముందుగా టీమిండియాలోకి వస్తాడు!

భారత క్రికెట్‌లో గత కొంతకాలంగా ఇద్దరు యువ ఆటగాళ్ల పేర్లు మారుమ్రోగిపోతున్నాయి. ఒకరు వైభవ్ సూర్యవంశీ మరొకరు ఆయుశ్ మాత్రే. ఐపీఎల్-2025 సందర్భంగా అరంగేట్రం చేసిన పద్నాలుగేళ్ల వైభవ్ సూర్యవంశీ.. రాజస్తాన్ రాయల్స్ తరపున సత్తా చాటాడు.

చిచ్చర పిడుగు

కేవలం 35 బంతుల్లోనే సెంచరీ చేసి.. అత్యంత పిన్న వయసులో క్యాష్ రిచ్‌లీగ్‌లో శతక్కొట్టిన క్రికెటర్‌గా చరిత్రకెక్కాడు వైభవ్. సంజూ శాంసన్ గైర్హాజరీలో రాయల్స్ ఓపెనర్‌గా రాణించాడు. మరోవైపు.. ఆయుశ్ మాత్రే చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఐపీఎల్‌లో అడుగుపెట్టి.. అద్భుత ప్రదర్శన కనబరిచాడు.

ఆయుశ్ ధనాధన్

ఓపెనర్‌గా బరిలోకి దిగిన ఆయుశ్ ఏడు ఇన్నింగ్స్‌ఆడి 240 పరుగులు సాధించాడు. ఇందులో ఓ భారీ హాఫ్ సెంచరీ (94) ఉంది. శతకం చేసే అవకాశం చేజారినా అద్భుత ప్రదర్శనతో ఆయుశ్ ఆకట్టుకున్నాడంటూ అతడిపై ప్రశంసలు కురిశాయి.

ఇంగ్లండ్ పర్యటనలో ఇరగదీసిన వైభవ్

ఇక ఐపీఎల్ తర్వాత ఈ ఇద్దరూ భారత్ అండర్-19 క్రికెట్




తరపునా దుమ్మురేపారు. ఆయుశ్ మాత్రే కెప్టెన్సీలో ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా వైభవ్ యూత్ వన్డేల్లో విధ్వంసకర ఇన్నింగ్స్‌తో మెరిశాడు. ఇందులో ఓ ఫాస్టెస్ట్ సెంచరీ (52 బంతుల్లో) కూడా ఉండటం విశేషం.

సెంచరీతో చెలరేగిన కెప్టెన్

మరోవైపు.. ఇంగ్లండ్‌తో అనధికారిక టెస్టు సిరీస్‌లో ఆయుశ్ సెంచరీతో అలరించాడు. ఇలా ఈ ఇద్దరూ ఇంగ్లండ్ టూర్‌లోనూ సత్తా చాటి తమను తాము మరోసారి నిరూపించుకున్నారు. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ క్రికెటర్ సురేశ్ రైనా వైభవ్, ఆయుశ్‌ల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

అతడే ముందుగా టీమిండియాలోకి వస్తాడు!

శుభంకర్ మిశ్రాతో మాట్లాడుతున్న క్రమంలో.. 'వైభవ్- ఆయుశ్.. ఈ ఇద్దరిలో ఎవరు ముందుగా టీమిండియాలోకి వస్తారు?' అనే ప్రశ్న రైనాకు ఎదురైంది. ఇందుకు బదులిస్తూ.. "కచ్చితంగా వైభవ్ సూర్యవంశీనే. ఏమాత్రం భయం లేకుండా.. దూకుడుగా ఆడే అతడి శైలి భిన్నంగా ఉంటుంది. తొలుత ఐపీఎల్‌లో.. తర్వాత ఇంగ్లండ్‌లో యూత్ వన్డేలో అతడు శతకాలు బాదాడు. బిహారీలు ఇలాగే ఉంటారు. బిహార్ నుంచి వచ్చేవాళ్లు అందరికంటే ఓ అడుగు ముందే ఉంటారు. నిజానికి వైభవ్ రాకమునుపు సమస్తిపూర్ అనే గ్రామం ఎవరికీ తెలియదు. కానీ ఇప్పుడు ఆ గ్రామం నుంచి వచ్చిన వైభవ్ సత్తా ఏమిటో ప్రపంచం చూస్తోంది. ఇలాంటి ప్లేయర్లు శతాబ్దానికి ఒక్కరే ఉంటారు. రిషభ్ పంత్, వైభవ్ సూర్యవంశీ, రింకూ సింగ్.. పదిహేడేళ్ల ఆయుశ్ మాత్రే.. ఇలా ఎవరికి వారే ప్రత్యేకం. ఆయుశ్ కూడా తొలి మ్యాచ్ నుంచే ఆకట్టుకున్నాడు" అని సురేశ్ రైనా పేర్కొన్నాడు.

# స్పోర్ట్స్

## క్వార్టర్స్‌లోకి సాత్విక్-చిరాగ్ జోడి.. వరల్డ్ చాంపియన్‌షిప్‌లో పతకం ఖాయం !




న్యూఢిల్లీ: బ్యాడ్మింటన్ వరల్డ్ చాంపియన్‌షిప్ లో భారత జోడికి పతకం ఖాయమైంది. ఇవాళ జరిగిన క్వార్టర్ ఫైనల్లో సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జోడి 21-12, 21-19 స్కోరుతో విజయం సాధించారు. మలేషియాకు చెందిన ఒలింపిక్ మెడలిస్టు జోడి ఆరన్ చియా, సోహ్ వూయి యిక్‌లపై గెలుపొందారు. సెమీస్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఇండియన్ జోడికి దాదాపు పతకం ఖాయమైనట్లే. పారిస్ ఒలింపిక్స్‌లో మలేషియా జోడి చేతిలో ఓడిన ఇండియన్ షట్లర్లు ఇవాళ ప్రతీకారం తీర్చుకున్నారు. కేవలం 43 నిమిషాల్లోనే ఈ మ్యాచ్‌ను ముగించారు. మ్యాచ్ గెలవడం అద్భుతంగా ఉన్నట్లు చిరాగ్ తెలిపాడు. మలేషియా ప్రత్యర్థులతో ఆడడం ఉత్సాహంగా ఉన్నట్లు చెప్పారు. చాలా సార్లు గట్టి పోటీ ఎదుర్కోవాల్సి వచ్చిందని, అయితే ఇవాళ గెలవడం నిజంగా సంతోషంగా ఉన్నట్లు చిరాగ్ చెప్పాడు. 2022 ఈవెంట్‌లో సాత్విక్-చిరాగ్ జోడి బ్రాంజ్ మెడల్ గెలుచుకున్నది. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడు మరో పతకాన్ని గెలుచుకోనున్నారు. ఏషియన్ గేమ్స్ చాంపియన్స్‌గా నిలిచిన భారత జోడి మెన్స్ డబుల్స్ సెమీఫైనల్లో 11వ సీడ్ ప్లేయర్లు చెన్ బో యాంగ్, లియు యితో తలపడనున్నారు. సెమీస్‌లో ఆడుతున్నప్పుడు అండర్‌డాగ్స్ ఎవరూ ఉండరని చిరాగ్ అన్నాడు. మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు క్వార్టర్స్‌లో ఓడిన విషయం తెలిసిందే.

# చరిత్ర సృష్టించిన జమ్మూకశ్మీర్ బౌలర్ 47 ఏళ్ల క్రితం నాటి కపిల్‌దేవ్ రికార్డు బ్రేక్

**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్ పేస్ బౌలర్ ఆకిబ్ నబీ దేశవాళీ క్రికెట్‌లో కొత్త రికార్డు క్రియేట్ చేశాడు. నార్త్ జోన్ బౌలర్ దులీప్ ట్రోఫీ మ్యాచ్‌లో వరుసగా నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు తీసుకున్నాడు. ఈస్ట్ జోన్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో అతను ఈ రికార్డును నెలకొల్పాడు. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గ్రౌండ్‌లో జరుగుతున్న మ్యాచ్‌లో 28 ఏళ్ల బౌలర్ తన పేస్‌తో అదరగొట్టాడు. ఇన్నింగ్స్ 53వ ఓవర్‌లో వరుసగా విరాట్ సింగ్, మానిషి, ముక్తార్ హుసేన్ వికెట్లను తీసుకున్నాడు. ఆ తర్వాత ఓవర్‌లో తొలి బంతికే సూరజ్ సింధూ జైస్వాల్ వికెట్‌ను తీసుకున్నాడతను. దులీప్ ట్రోఫీ టోర్నీలో హ్యాట్రిక్ తీసిన బౌలర్లలో కపిల్ దేవ్ ఫస్ట్ ఉన్నారు. 1978లో నార్త్ జోన్ వర్సెస్ వెస్ట్ జోన్ మ్యాచ్‌లో కపిల్ హ్యాట్రిక్ తీశాడు. ఆ తర్వాత 2001లో వెస్ట్ జోన్ వర్సెస్ ఈస్ట్ జోన్ మ్యాచ్‌లో సాయి రాజ్ బహుతులే హ్యాట్రిక్ తీశాడు. తాజాగా జరుగుతున్న మ్యాచ్‌లో నబీ 10.1 ఓవర్లలో 28 రన్స్ ఇచ్చి 5 వికెట్లు తీసుకున్నాడు. బౌలర్ నబీ 2020లో జమ్మూకశ్మీర్ తరపున అరంగేట్రం చేశాడు. ఆ ఏడాది క్వార్టర్స్‌లో కర్నాటకపై మూడు వికెట్లు తీసుకున్నాడు. కానీ రెండో ఇన్నింగ్స్‌లో వికెట్లు తీయలేదు. ఆ సీజన్‌లో ఏడు మ్యాచ్‌లు ఆడి 24 వికెట్లు



అతను 49 వికెట్లు తీసుకున్నాడు. తీసుకున్నాడు. 18.50 యావరేజ్‌తో రెండు సార్లు అయిదేసి వికెట్లు తీసుకున్నాడు. ఆ తర్వాత రెండేళ్ల పాటు అతను క్రికెట్ ఆడలేదు. మళ్లీ గత సీజన్‌లో రంజీ ట్రోఫీ మ్యాచుల్లో చెలరేగాడు. 9 మ్యాచుల్లో 13 సగటుతో




# రక్తంతో నిండిపోయిన ‘భాగీ 4’ ట్రైలర్

బాలీవుడ్ హిట్ ఫ్రాంచైజీలో ‘భాగీ’ నుంచి వస్తోన్న మూడో సినిమా ‘భాగీ4’. తాజాగా ఈ చిత్రం నుంచి ట్రైలర్ విడుదలైంది. ఇందులో టైగర్ ష్రాఫ్ హీరోగా నటిస్తున్నారు. హర్నాజ్ కౌర్ సంధూ, పంజాబీ బ్యూటీ సోనమ్ ప్రీత్ బజ్వా హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సీక్వెల్స్ నుంచి మూడు చిత్రాలు వచ్చాయి. ఇప్పుడు నాలుగో చిత్రం రానుంది. తెలుగులో భీమా చిత్రంతో దగ్గరైన దర్శకుడు ఎ. హర్ష ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. సెప్టెంబర్ 5న విడుదల కానున్న ఈ మూవీలో సంజయ్ దత్ కీలక పాత్రలో నటించారు. ‘భాగీ’ తొలి భాగంలో జంటగా నటించిన టైగర్, శ్రద్ధా ‘భాగీ 3’లో మళ్లీ కలిసి నటించారు. ‘భాగీ 2’లో హీరోయిన్‌గా నటించిన దిశా పటానీ కనిపించింది. అయితే, వీరిలో ఎవరూ భాగీ-4లో లేరు.



# కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ క్రేజ్ మామూలుగా లేదుగా..!



# హీరోగా లోకేశ్ కనగరాజ్ డెబ్యూ.. హీరోయిన్‌గా కూలీ భామ!

కూలీ సినిమాతో ప్రేక్షకుల్లో సూపర్ క్రేజ్ కొట్టేసింది కన్నడ భామ రచితా రామ్. ఈ చిత్రంలో రచితారామ్ నెగెటివ్ షేడ్స్ ఉన్నపాత్రలో ఇరగదీసి సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది. రచితారామ్ తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అక్కర్లేని నటి అయినా.. ఈ భామకు టాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చింది మాత్రం కూలీ సినిమానే అని చెప్పక తప్పదు. లోకేశ్ కనగరాజ్ కూలీకి ముందు.. తర్వాత అన్నట్టుగా రచితా రామ్ పాత్రను డిజైన్ చేశాడనంలో ఎలాంటి అనుమానం లేదు. ఇప్పుడొక ఆసక్తికర వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ హీరోగా ఎంట్రీ ఇవ్వబోతున్న సినిమాలో రచితా రామ్‌నే హీరోయిన్‌గా తీసుకుంటున్నారట. అరుణ్ మథేశ్వరన్ దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమాలో లోకేశ్ కనగరాజ్ హీరోగా వినోదాన్ని అందించబోతుండగా..ఈ మూవీలో లోకేశ్ కనగరాజ్ రచితారామ్‌తో రొమాన్స్ చేయనున్నాడన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీలో వైరల్ అవుతోంది. ధనుష్‌తో కెప్టెన్ మిల్లర్, కీర్తిసురేశ్‌తో సాని కాయిధమ్ సినిమాలను డైరెక్ట్ చేశాడు అరుణ్ మథేశ్వరన్. లోకేశ్ కనగరాజ్‌తో తీయబోయే తాజా ప్రాజెక్ట్ త్వరలోనే షురూ కానుందని సమాచారం. తన డెబ్యూ సినిమా పూర్తయిన వెంటనే లోకేశ్ కనగరాజ్ కమల్ హాసన్, రజినీకాంత్ మల్టీ స్టారర్‌పై ఫోకస్ పెట్టనున్నట్టు కోలీవుడ్ సర్కిల్ సమాచారం. డైరెక్టర్‌గా సూపర్ ఫాంలో ఉన్న లోకేశ్ కనగరాజ్ మరి హీరోగా ఎలాంటి బ్రేక్ అందుకుంటాడనేది సర్వత్రా ఆసక్తికరంగా మారింది.

# ‘ఘాటీ’ సెన్సార్ పూర్తి.. సినిమాకు హైలైట్ ఇదేనట



అనుష్క శెట్టి, దర్శకుడు క్రిష్ జాగర్లమూడి కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం ఘాటీ.. భారీ అంచనాలతో సెప్టెంబర్ 5న విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా సెన్సార్ పూర్తి చేసుకుంది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులను మెప్పించేలా ఉంది. క్రైమ్ అండ్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రంలో అనుష్క నెవర్ బిఫోర్ అనేలా దుమ్మురేపింది అంటూ రెస్పాన్స్ వచ్చింది. పూర్తి వయొలెన్స్ చిత్రంగా క్రిష్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారని తెలుస్తోంది. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా సినిమాను నిర్మించాయి. ఘాటీ చిత్రానికి యు/ఎ సర్టిఫికెట్‌ను సెన్సార్ బోర్డ్ జారీ చేసింది. ఈ మూవీ 2గంటల 37నిమిషాల నిడివి ఉన్నట్లు పేర్కొంది. అయితే, ఏడుకు పైగా భారీ యాక్షన్ సీన్స్ ఈ చిత్రంలో ఉన్నాయని సమాచారం. అందులో అనుష్క ఇరగదీసిందని చెప్పుకొస్తున్నారు. ఈ సినిమాకు ఇవే ప్రధాన బలం అంటూ సమాచారం. వాటిని థియేటర్స్‌లో చూసిన వారు తప్పకుండా ఎంజాయ్ చేస్తారని టాక్ వస్తుంది. గంజాయి సరఫరా చేసే పాత్రలో అనుష్క రస్టిక్ పర్ఫార్మెన్స్‌తో ఇరగదీసిందని చెప్పవచ్చు. ట్రైలర్‌లో వినిపించిన ఒక డైలాగ్ ‘సీతమ్మోరు లంకా దహనం చేస్తే ఎట్టుంటాదో చూద్దూగానీ’ సోషల్‌మీడియాలో భారీగా వైరల్ అయింది. సినిమా కూడా అంతే పవర్‌ఫుల్‌గా ఉండనుందని టాక్ వినిపిస్తోంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.